


Visit us @ www.sooryasena.com

RNI.No.: TELTEL/2023/85598

# సూర్యసేన

మా అక్షరం ప్రజల మార్పు కోసం

తెలుగు దిన పత్రిక

Published from: Nalgonda - Hyderabad - Warangal - Khammam - Karimnagar - Mahabubnagar - Vijayawada - Guntur - Kurnool

బుధవారం WEDNESDAY || 02.04.2025 || నల్గొండ NALGONDA || సంపుటి (Volume): 2 సంచిక (Issue) : 230 || పేజీలు (Pages) : 8 వెల (Rs.) : 2/- || ఎడిటర్: పాల్వాయి జానయ్య Editor: Palvai Janaiah

## వెనక్కి తగ్గిన ప్రభుత్వం...

### హెచ్‌సియు భూములు తీసుకోవడం లేదని ప్రకటన

**హైదరాబాద్ ఏప్రిల్, 1 (సూర్యసేన ప్రతినిధి):** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటి భూముల వివాదంలో ప్రభుత్వం వెనక్కి తగ్గింది.. ఆ వర్శిటీ భూములను ప్రభుత్వం తీసుకోవడం లేదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు.. ఆ భూముల విషయంలో కొన్ని రాజకీయ పార్టీలు, వాటి అనుబంధ సంఘాలు వివాదం చేస్తున్నాయని మండిపడ్డారు.. కావాలనే విద్యార్థులను రెచ్చగొడుతున్నారంటూ ఆరోపించారు.. ఈ వివాదాల నేపథ్యంలో మంత్రి దుద్దిళ్లతో కలసి నేడు ఆయన మీడియాతో మాట్లాడారు.అక్కడ భూములలో ఉన్న చెరువులను,జీవ వైవిద్యాన్ని కాపాడతామని అన్నారు. వర్శిటీ భూములను లాక్కుంటున్నట్లు విష ప్రచారం చేస్తున్నారని అన్నారు.. ఇందులో ఎటువంటి నిజం లేదన్నారు భట్టి.. ఈ భూముల విషయంలో నిజాలు ప్రజలకు తెలియాలనే అన్ని విషయాలు మీడియా ముఖంగా చెబుతున్నామన్నారు.

6వ పేజీ లో...

## ఇది చరిత్రలో నిలిచే పథకం

### : మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్లగొండ ఏప్రిల్, 1 (సూర్యసేన ప్రతినిధి):** సన్న బియ్యం పథకం నిరుపేదల ఆత్మగౌరవ పథకమని, చరిత్రలో నిలిచిపోయే పథకామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన నల్గొండ జిల్లా కనగల్ మండలం జి .ఎడవల్లి గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామంలో నాలుగు కోట్ల 63 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ పేదలు సైతం పెద్దల మాదిరిగానే సన్న బియ్యం తినాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. గత ప్రభుత్వం 10 ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, తమ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులకు 20 లక్షల మందిని పేర్లు చేర్పించిందన్నారు. రూ. మూడు కోట్ల పది లక్షల మందికి సన్నబియ్యాన్ని ఇవ్వనున్నామని తెలిపారు. రూ. 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లు ఇవ్వనున్నామని చెప్పారు. కనగల్ మండలంలో 20 ఏళ్ల కింద ఒక్కొక్కటి లక్ష రూపాయలతో తాను 500 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామని ,ఇప్పుడు మళ్లీ ఐదు లక్షలతో ఇల్లు కట్టిస్తామని చెప్పారు. ఉచిత బస్సు, రైతు బీమా, రైతు భరోసా, ఎల్పిజి కనెక్షన్ లను తమ ప్రభుత్వం ఇవ్వడం జరిగిందన్నారు. ఉచిత బస్సు సౌకర్యం కోసం ఇప్పటివరకు 4000 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు.



## నేడు లోక్‌సభకు వక్ఫ్ బిల్లు




**న్యూఢిల్లీ ఏప్రిల్, 1 (సూర్యసేన ప్రతినిధి):** ప్రతిపక్షాలు తీవ్రంగా ప్రతిఘటిస్తున్న వక్ఫ్ సవరణ బిల్లును బుధవారం ప్రభుత్వం సభలో ప్రవేశపెడుతోం ది. బిల్లుపై చర్చ అనంతరం బిల్లును ఆమోదించే అవకాశం ఉంది.బిల్లుపై ఎనిమిది గంటలపాటు చర్చ జరగాలని ప్రతిపాదించారు. మైనారిటీ వ్యవహారాల శాఖమంత్రి కిరణ్ రి జిజు బిల్లును సభలో ప్రవేశపెట్టి ,బిల్లును పరిశీలించి ఆమోదించవలసిందిగా సభ్యులను కోరనున్నారు. లోక్ సభ స్పీ కర్ ఓం బిర్లా అధ్యక్షతన జరిగిన సభా కార్యక్రమాల నిర్ణాయక కమిటీ సమావేశంలో వక్ఫ్ బిల్లును ప్రవేశపెట్టే అం శంపై నిర్ణయం తీసుకున్నారు. ఈ బిల్లును గత సంవత్సరం ప్రవేశపెట్టారు.

6వ పేజీ లో...

## ఎలా ముందుకెళ్దాం?



**హైదరాబాద్ ఏప్రిల్, 1 (సూర్యసేన ప్రతినిధి):** కంచ గచ్చి బౌలి భూములపై ప్రభుత్వానికి ఉన్న హ క్కులు, వాటిపై ప్రభుత్వ ప్రణాళికలతో పా టు ఈ అంశంలో ప్రభుత్వం ఎలా వ్యవ హ రించాలన్న అంశంపై మంత్రులకు సిఎం రేవంత్‌రెడ్డి కీలక దిశానిర్దేశం చేశారు. హై దరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ సమీ పంలోని కంచ గచ్చిబౌలి భూములపై వి ద్యార్థులు, రాజకీయ పార్టీల ఆందోళన చే స్తున్న నేపథ్యంలో సిఎంరేవంత్‌రెడ్డి మంగ ళవారం సమీక్ష నిర్వహించారు.

కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మంత్రులు, అధికా రులతో సిఎం భేటీ అయ్యారు. హెచ్‌సి యూలో విద్యార్థి సంఘ నేతలను రెచ్చగొట్టి ఈ ఆందోళనలు చేస్తున్నారన్న అభిపాయం ఈ భేటీలో వ్యక్తమైంది. దీనిపై వ్యవహరిం చాల్సిన తీరు, ప్రజల్లోకి తప్పుడు సమాచా రం వెళ్లకుండా ఏం చేయాలన్న దానిపై సిఎం మంత్రులకు వివరించారు.

## రేవంత్ రియల్ ఎస్టేట్ ముఖ్యమంత్రి: ఎంపీ అరవింద్

**నిజామాబాద్ ఏప్రిల్, 1 (సూర్యసేన ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ ముఖ్యమంత్రి అని ఎంపీ ధర్మపురి అరవింద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డికి ఎప్పుడు భూములు అమ్మాలి.. కమిషన్లు మింగాలనీ ఉంటుందన్నారు. కమీషన్ల మీద ఉన్న శ్రద్ధ రాష్ట్ర అభివృద్ధిపై సీఎంకు లేకపాయేనని ఎద్దేవా చేశారు. హెచ్ సి యూ భూముల జోలికి రావొద్దని, యూనివర్సిటీ భూములు అమ్మనివ్వమని, కొననివ్వమని ఎంపీ చెప్పారు. సీఎంకు రియల్ ఎస్టేట్ తప్ప, ఏదీ చేతకాదని అడ్మినిస్ట్రేషన్ పై, నాలెడ్జిపై కనీస అవగాహన కూడా లేదని మండిపడ్డారు. మంగళవారం హైదరాబాదులో ఎంపీలు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఈటెలతో కలిసి ఎంపీ ధర్మపురి అరవింద్ విలేకరులతో మాట్లాడుతూ... రేవంత్ జేసీబీలు ఓల్డ్ సిటీలో నడవవు కానీ.. సెంట్రల్ యూనివర్సిటీ పిల్లల మీద నడపడానికి మాత్రం సిద్ధమమయ్యావా అని సీఎం రేవంత్ ను ఎంపీ



ప్రశ్నించారు. హెచ్ సీ యూ భూములను విక్రయించడం ద్వారా వచ్చే రూ.40వేల కోట్లలో నిజంగా రాహుల్ గాంధీకి కమీషన్ లేకపోతే వెంటనే మీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అడ్డుకోవాలని ఎంపీ రాహుల్ గాంధీకి సూచించారు.

## హస్తినకు చేరిన హెచ్‌సియు భూముల పంచాయితి

**న్యూఢిల్లీ ఏప్రిల్, 1 (సూర్యసేన ప్రతినిధి):** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ భూముల పంచాయితి తాజాగా డిల్లీకి చేరింది. నేడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో కంచె గచ్చిబౌలి భూములపై కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ ను కేంద్ర మంత్రి బండి సంజయ్, తెలంగాణ బీజేపీ ఎంపీలు కలిశారు. కంచె గచ్చిబౌలి భూముల విషయంలో జోక్యం చేసుకోవాలని కేంద్ర మంత్రిని కోరారు. పర్యావరణ, హెరిటేజ్ భూములను రక్షించాలని కోరారు. హైదరాబాద్ పర్యావరణ పరిరక్షణ సమతుల్యతకు కంచె గచ్చిబౌలి భూములు ఎంతో ప్రయోజనకరమని తెలిపారు. 700 రకాల ఔషధ మొక్కలు, 220 రకాల పక్షులతో ఆ ప్రాంతమంతా ఆర్త నాదాలో అల్లారుతోందన్నారు. ఈ భూములను రియల్ ఎస్టేట్ గా మార్చి వేల కోట్లు దండుకోవాలని ప్రభుత్వం చూస్తోందని బీజేపీ ఎంపీలు కేంద్ర మంత్రికి వివరించారు. హెచ్ సీయూ విద్యార్థులతోపాటు యావత్ హైదరాబాద్ ప్రజలంతా ప్రభుత్వ నిర్ణయాన్ని



వ్యతిరేకిస్తున్నారని.. తక్షణమే గచ్చిబౌలి భూముల విషయంలో జోక్యం చేసుకుని తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ భేటీలో ఎంపీలు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఈటల రాజేందర్, ధర్మపురి అరవింద్, నగేశ్ కూడా ఉన్నారు.

### గ్రూప్-1లో మెరిసిన...

## నిరుపేద కుసుమం

**జన్నారం ఏప్రిల్, 1 (సూర్యసేన ప్రతినిధి):** చదువులో చురుకుదనం, కష్టపడుతూ ఇష్టం కొద్ది చదువుకొని పైకొచ్చే మనస్తత్వంతో ఐఏఎస్ కావడమే ఆ యువకుని లక్ష్యం. మండలంలోని పొనకల్ గాంధీనగర్ నిరుపేద కుటుంబానికి చెందిన మెరిసిన కుసుమం ఆ యువకుడు. ఆ యువకునికి గ్రూప్-1లో స్టేట్ లో 161 ర్యాంకు, మల్టీజోన్ 1లో 82వ ర్యాంకు వచ్చింది. యువకునికి డీఎస్పీ వచ్చే అవకాశముంది. మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని పొనకల్ గాంధీనగర్ కు చెందిన నగురు హరిదాసు, భాగ్యలక్ష్మి దంపతులకు ముగ్గురు సంతానం. అందులో కవల కుమారుల్లో చిన్నవాడే అనిల్ కుమార్. అతని తండ్రి హరిదాస్ ఆర్టీసీలో డ్రైవర్ గా పనిచేస్తూ 10సంవత్సరాల క్రితం అనారోగ్యంతో చనిపోయారు. ఆ దంపతులకు ముగ్గురు కుమారులు. పెద్ద కుమారుడు అరుణ్ కాగా, అజయ్ కుమార్, అనిల్ కుమార్ కవలలు. పెద్దవాడైన అరుణ్ కుమార్ ఆర్టీసీలో కండక్టర్ గా తండ్రి ఉద్యోగం చేస్తుండగా, అజయ్ కుమార్ విద్యుత్ శాఖలో సబ్ ఇంజనీర్ గా పనిచేస్తున్నారు. తల్లి భాగ్యలక్ష్మి భర్త చనిపోయాడని దుఃఖాన్ని దిగమింగుకుంటూ బీడీలు చేసుకుంటూ ఎంతో కష్టపడి ముగ్గురు కుమారులను చదివించింది. అనిల్ కుమార్ ఒకటి నుంచి 10వ తరగతి వరకు మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర ఉన్నత పాఠశాలలో చదివి, కరీంనగర్ లోని సి.వి రామన్ లో ఇంటర్మీడియట్ విద్యను అభ్యసించి, హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీలో బీటెక్ పూర్తి చేశారు. చదువుల్లో చురుకైన అనిల్ కుమార్ కు గత ఏడాది గ్రూప్-4 లో మంచి ర్యాంకు వచ్చి, ప్రస్తుతం అతను హైదరాబాదులోని




ఉస్మానియా యూనివర్సిటీలో జూనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్నారు. అతను గ్రూప్-2, గ్రూప్- 3 లోను మంచి ర్యాంకులు సాధించారు. గ్రూప్-1లో మంచి ర్యాంకు సాధించిన అనిల్ కుమార్ కు తల్లి భాగ్యలక్ష్మి, అన్నలు అరుణ్ కుమార్, అజయ్ కుమార్ లు మంగళవారం స్వీటు తినిపించి, అభినందించారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ... తాను ఐఏఎస్ కావడమే ముఖ్య లక్ష్యమన్నారు. తనకు ప్రస్తుతం డీఎస్పీ పోస్టు వస్తుందని, తను శరీరకంగా అర్హుడినని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం వచ్చిన ఉద్యోగంలో చేరి కష్టపడి చదువుకుంటూ ఐఏఎస్ సాధిస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అతన్ని బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులు అభినందించారు.

### ప్రియాంక జీ..

## స్కూటీ ఎక్కడ..?

### : ఎంఎల్‌సి కవిత

**హైదరాబాద్ ఏప్రిల్, 1 (సూర్యసేన ప్రతినిధి):** రాష్ట్రంలో ఆడపిల్లలకు స్కూటీ ఇవ్వడంపై ఘిబ్లీ ఇమేజ్‌తో బిఆర్ఎస్ ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత వినూత్న రూపంలో ఇంస్టాగ్రామ్‌లో ప్రియాంక గాంధీని ప్రశ్నించారు. 'ప్రియాంక జీ, స్కూటీ ఎక్కడ..?' అంటూ ఇంస్టాగ్రామ్‌లో తాను స్కూటీ మీనియేచర్‌ని పట్టుకున్న ఘిబ్లీ ఇమేజ్‌ను ఎంఎల్‌సి కవిత పోస్ట్ చేశారు.

**మహిళలపై వరుస నేరాలు ఆందోళన కలిగిస్తున్నాయి : ఎక్స్‌లో ఎంఎల్‌సి కవిత**

తెలంగాణలో మహిళలపై వరుస నేరాలు, దాడులు, అఘాయిత్యాలు ఆందోళన కలిగిస్తున్నాయని బిఆర్ఎస్ ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలో దేవాలయం వద్ద, హైదరాబాదులో జర్మన్ పర్యాటకురాలిపై జరిగిన అఘాయిత్యాలు ఆవేదన కలిగించాయని అన్నారు. కాంగ్రెస్ పాలనలో మహిళలకు రక్షణ లేదని తేటతెల్లమవుతున్నదని వ్యాఖ్యానించారు. మహిళలపై వరుస నేరాలు రాష్ట్రంలో శాంతిభద్రతలు కరువయ్యాయని సూచిస్తున్నాయని చెప్పారు. రాష్ట్రంలో మహిళలపై 22 శాతం మేర నేరాలు పెరిగాయని అధికారిక



గణాంకాలు చెబుతున్నప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టనట్టు వ్యవహరిస్తూ ఏం సంకేతమిస్తున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే మొద్దు నిద్ర వీడి రాష్ట్రంలో మహిళల భద్రతపై చర్యలు చేపట్టాలని ఎక్స్ వేదికగా డిమాండ్ చేశారు.

# సన్న బియ్యం పంపిణీతో పేద ప్రజల జీవితాల్లో ఆనందం...

## - రేషన్ షాపుల ముందు బారులు తీరిన మహిళలు



సూర్యాపేట / రూరల్, ఏప్రిల్ 1 (సూర్యసేన) : కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన తర్వాత రేషన్ బియ్యం మాఫియా బంద్ అయిపోయిందని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి , వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. 4వ వార్డు(ఖాసీంపేట) లో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు ప్రజలు సన్న బియ్యం దొడ్డు బియ్యానికి మధ్య వ్యత్యాసాన్ని గమనించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల ప్రభుత్వం అని అన్నారు. రెండు కోట్ల 81 లక్షల మంది లబ్ధిదారులు రేషన్ కార్డు ద్వారా మంగళవారం సన్నబియ్యం అందుకుంటున్నారని అన్నారు. గత పది సంవత్సరాల కాలంలో రేషన్ కార్డు లేదని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి ఒక్క పేదవారికి సన్న బియ్యం తినే అవకాశం వచ్చిందని అన్నారు. గతంలో పదివేల 640 కోట్ల రూపాయలు వెచ్చించి దొడ్డు బియ్యానికి ఖర్చు చేసేవారని తెలిపారు. దీని ద్వారా దళారుల వ్యవస్థ అంతమైపోతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులకు రైతు భరోసా,రైతు బీమా, రైతు బంధు లాంటి ఎన్నో కార్యక్రమాలను చేసిందని దానికంటే ఈ సన్న బియ్యం కార్యక్రమాన్ని ప్రజలకు ఆనందాన్నిచ్చిందన్నారు. గత పది సంవత్సరాల కాలంలో పేదవాళ్లకు ఇండ్లు ఇవ్వలేదని మన కాంగ్రెస్ ప్రభుత్వం లో ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు ఇస్తామని తెలిపారు. రాంరెడ్డి దామోదర్ రెడ్డి సూర్యాపేట నియోజకవర్గంలో స్వల్ప మెజార్టీతో ఓడిపోయిన ప్రజల కోసమే పని చేస్తున్నారని అన్నారు. మాజీ మంత్రివర్యులు సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆదేశానుసారం ఈరోజు మేము మీ ముందుకు వచ్చామని ప్రజలకు దామోదర్ రెడ్డి ఏ విధంగా అందుబాటులో ఉన్నారో ఇప్పుడు మేము కూడా మీకు అదే విధంగా అందుబాటులో ఉంటామని మీకు ఎటువంటి సమస్యలు వచ్చినా ప్రజా దర్బార్ లో చెప్పుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిచడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం సూర్యాపేట మండలంలోని యండ్లపల్లి గ్రామంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం పేదలకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి , వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబం కడుపునిండా భోజనం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిందని అన్నారు. దారిద్ర్యరేఖకు దిగువనున్న కుటుంబాలకు సన్న బియ్యం అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికి ఇచ్చిన హామీలను ఒక్కొకటిగా నేరవేరుస్తూనే గత ప్రభుత్వాలు చేయలేని ఒక చరిత్రాత్మకమైన పనిని కేవలం సంవత్సరంన్నర కాలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉత్తమన్న చేసి చూపెట్టారని ఆయన స్పష్టం చేశారు. గతంలో రేషన్ బియ్యం పంపిణీలో మాఫియాలు ఉండేవని ఇప్పుడు వాటిని శాశ్వతంగా నిర్మూలించామని తెలిపారు. గత పది సంవత్సరాలలో రేషన్ కార్డులు ఇవ్వలేదని, ఇపుడు రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు జారీ చేస్తుందని పేర్కొన్నారు. సందర్భంగా సన్న బియ్యం పంపిణీ పథకం ప్రజలకు కలిగించే ప్రయోజనాలను వివరించారు పేద ప్రజలకు పోషకాలతో కూడిన నాణ్యమైన బియ్యం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వ చారిత్రక పథకాన్ని ప్రారంభించిందని అన్నారు. ఈ పథకం చారిత్రకమని, ఇది రాష్ట్రంలో ఆహార భద్రతను మరింత బలోపేతం చేస్తుందని తద్వారా పేదలకు సన్నబియ్యంతో కూడిన ఆహారం అందుతుందని పేర్కొన్నారు.



# పేదలకు వరం రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ

## – తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి



సూర్యాపేట రూరల్, ఏప్రిల్ 01 (సూర్య సేన) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సన్న బియ్యం పంపిణీ పేదప్రజలకు వరమని రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు.
మంగళవారం సూర్యాపేట మండలం తాళ్ల కాంపాండ్ గ్రామంలో పేదలకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమానీకి ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రారంభించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎన్నికలలో ఇచ్చిన హామిలను 90% అమలు చేసిందని అన్నారు. గత ప్రభుత్వంఎనిమిది లక్షల కోట్లు అప్పు చేసిన , కాంగ్రెస్ ప్రభుత్వం నెలకు 6500 కోట్లు వడ్డీలు కడుతూ 90 లక్షల రేషన్ కార్డు దారులకు సంవత్సరానికి 10 వేల కోట్ల రూపాయల వ్యయంతో సన్నబియ్యం పంపిణీ చేపట్టడం హర్షనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, ముదిరెడ్డి రమణారెడ్డి, డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్, ధరావత్ వెంకన్న నాయక్, తండు శ్రీనివాస్, వల్దాసు దేవేందర్, యాట ఉపేందర్, గ్రామ నాయకులు ముదిరెడ్డి చైతన్య రెడ్డి, మాజి ఉప సర్పంచ్ పాముల సైదులు, ఎన్ వెంకటరెడ్డి, పాముల మల్లేష్, నోముల నాగరాజు, ఎలుక సంతోష్, పల్స జానయ్య, చల్లా లింగారెడ్డి, చల్లా కృష్ణారెడ్డి, బూర జానయ్య, శంకర్, వల్లమల్ల రాంబాబు , డీలర్ గోర్ల గన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 1000 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం పంపిణీ



## - డిఎస్ఓ రాజేశ్వరరావు

సూర్యాపేట, ఏప్రిల్ 01 (సూర్యసేన) : రాష్ట్ర ప్రభుత్వం గా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ పథకాన్ని జిల్లాలో మంగళవారం ఘనంగా ప్రారంభించారు.గత నెల 30న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి హుజూర్నగర్ లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించిన విషయం తెలిసిందే. మంగళవారం జిల్లా వ్యాప్తంగా తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో స్థానిక శాసనసభ్యులు మందుల శామ్యూల్, సూర్యాపేట రూరల్ లోని తాళ్ల ఖమ్మంపాడు అలాగే సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని 48 వ వార్డులో రాష్ట్ర టూరిజం చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, కోదాడ నియోజకవర్గంలో జిల్లా గ్రంథాలయ శాఖ చైర్మన్ వి.రాజారావు. సూర్యాపేట నియోజకవర్గ పరిధిలోని పెన్పహాడ్ వద్ద సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి పథకాన్ని ప్రారంభించారు.సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా 610 రేషన్ షాపులకు గాను మంగళవారం నాడు 585 రేషన్ షాపులలో 51,000 మంది రేషన్ కార్డు దారులకు1000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని తొలిరోజు పంపిణీ చేశారని జిల్లా అధికారి డియస్ఓ పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగాజిల్లా లోని మొత్తం రేషన్ షాప్స్ ల లో 610 రేషన్ దుకాణాలలో సన్న బియ్యం





పంపిణీ కార్యక్రమం అనునిత్యం జరుగుతుందని తెలిపారు.జిల్లాలోని రేషన్ షాపుల పరిధిలో గల అంత్యోదయ, అన్నపూర్ణ, ఎఫ్ ఎస్ సి లబ్దిదారుల కూడ ఈ పథకం ద్వారా జిల్లా ప్రజానీకానికి లబ్ధి చేకూరుతుందని డిఎస్ఓ రాజేశ్వరరావు.

# ప్రభుత్వ అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం...

## - అరెస్టు చేసిన సిపిఎం కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలి.
## - 400 ఎకరాల భూమిని యూనివర్సిటీ పేరుతో రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాలి.
## - ఏప్రిల్ 2న జిల్లా వ్యాప్తంగా అన్ని మండల,పట్టణ కేంద్రాలలో సిపిఎం ఆందోళన...
## - సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

సూర్యాపేట, ఏప్రిల్ 01 (సూర్య సేన) : హైదరాబాద్ సెంట్రల్



యూనివర్సిటీ విద్యార్థుల మీద, ఎస్ఎఫ్ఐ విద్యార్థి యూనియన్ నాయకుల మీద, సిపిఎం నాయకులపై పోలీసుల నిర్బంధాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామనిసిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో అన్నారు. హెచ్.సీ. యు భూముల రక్షణ కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో హెచ్ సి యు గేటు ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహిస్తున్న ధర్నాకు వెళ్లకుండా ముందస్తుగా సిపిఎం పార్టీ నాయకత్వాన్ని జిల్లా వ్యాప్తంగా ఎక్కడికక్కడ అక్రమంగా అరెస్టు చేయుడాన్ని అన్ని వర్గాల ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు వ్యతిరేకించాలనికోరారు. గత కొన్ని రోజులుగా పోలీసులు సిపిఎం పార్టీ కార్యకర్తలను, నాయకులను అక్రమంగా అరెస్టులు చేస్తున్నారని అన్నారు. సిపిఎం కార్యకర్తలని టార్గెట్ గా చేసుకొని అక్రమ అరెస్టులు చేయడంలో అర్థం లేదన్నారు. పార్టీ పిలుపులు లేకున్నా కూడా అరెస్టులు చేసిన సందర్భాలు అనేకం ఉన్నాయన్నారు.
రాష్ట్రంలోకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పోరాటాల మీద, నాయకుల మీద నిర్బంధం పెరిగిందని ఆయన విమర్శించారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ వారు అనేక మాయ మాటలు చెప్పారని ఇప్పుడు అధికారం చేపట్టాక గత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు ఈ ప్రభుత్వం అనుసరిస్తుందని మండిపడ్డారు. తమ ప్రభుత్వ మనుగడ కోసం ప్రభుత్వ భూములను అమ్ముకోవడమెట్లా కరెక్ట్ అని ప్రశ్నించారు. 400 ఎకరాల సెంట్రల్ యూనివర్సిటీ భూమిని అమ్మకానికి పెట్టే ప్రయత్నాలను ప్రభుత్వము ఇప్పటికైనా విరమించుకోవాలని డిమాండ్ చేశారు.విశ్వవిద్యాలయాలను, విద్యా వ్యవస్థను బలోపేతం చేయవలసిన దశలో రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని అన్నారు. యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని ప్రభుత్వం వెనక్కు తీసుకొని అమ్మకానికి పెట్టిందని ఇప్పటికైనా విశ్వవిద్యాలయానికి కేటాయించిన భూమిని అమ్మకానికి పెట్టవద్దని, యూనివర్సిటీ అభివృద్ధికే వినియోగించాలని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ ఎస్ఎఫ్ఐ నాయకత్వంలో గత కొద్ది రోజులుగా విద్యార్థులు పోరాడుతున్నారని అన్నారు. ఉన్నట్టుండి నిన్న పెద్ద ఎత్తున పోలీసులు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తూర్పు క్యాంపస్లోకి బుల్డోజర్లతో ప్రవేశించడాన్ని , ప్రభుత్వం ఎంపిక చేసిన 400 ఎకరాల స్థలం దాటి తూర్పు క్యాంపస్ స్థలంలో కూడా చదును చేయడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. అమ్మొద్దని ప్రశ్నిస్తున్నా విద్యార్థులను అరెస్టు చేయడం, పోలీస్ స్టేషన్లల్లో నిర్బంధించారని పైగా మరోసారి ఆందోళన చేయబోమని అంగీకరిస్తూ వీడియో చేస్తేనే విడుదల చేస్తామని ఒత్తిడి చేయడం ఇది అభ్యంతరకరం, అప్రజాస్వామికమని దీనిని అందరూ ఖండించాలని అన్నారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణ తన ఏడవ గ్యారెంటీగా ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత అప్రజాస్వామికంగా వ్యవహరించడాన్ని ఖండిస్తున్నామని, 400 ఎకరాల భూమి అమ్మకం ప్రయత్నాలను విరమించాలని, విద్యార్థుల మీద కేసులు ఉపసంహరించుకోవాలని, తక్షణం అరెస్టు చేసిన విద్యార్థులను, జిల్లావ్యాప్తంగా సిపిఎం నాయకత్వాన్ని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్బంధాన్ని వ్యతిరేకిస్తూ ఏప్రిల్ 2న సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జిల్లా వ్యాప్తంగా అన్ని మండల, పట్టణ కేంద్రాల్లో రాస్తారోకోలు, నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.

**– ఉపాధి హామీ పని వేతనం ఏడు రూపాయలకు పెంచడం కూలీలను అవమానించడమే...**

**– ఆహార ఉత్పత్తుల ధరలు 11 శాతం పెరిగితే ఉపాధి వేతనం పెరుగుదల రెండు శాత మా?**

**– పార్లమెంట్ సభ్యు లకు పెంచుకున్నట్లు మూడవ వంతు వేతనాలను కూలీలకు పెంచాలి.**

**– తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు**

ఆహార వస్తువుల ధరలు 11%, నిరుద్యోగం రేటు ఏడు శాతం పెరిగిందని చెప్పిన కేంద్ర ప్రభుత్వ గణాంకాలను పక్కనపెట్టి ఉపాధి కూలీల కనీస వేతనాన్ని ఏడు రూపాయలకు పెంచడం గ్రామీణ పేదలను అవమానించడమే అవుతుందని, పార్లమెంట్ సభ్యులు ప్రస్తుతం ఉన్న వేతనంలో మూడో వంతు వేతనాన్ని అదనంగా పెంచుకున్నట్లు ఉపాధి కూలీల వేతనాన్ని కూడా సవరించి అదే మాదిరి పెంచాలని , ఆహార ఉత్పత్తుల ద్రవయోల్బణం 11 శాతం పెరిగితే కూలీల వేతనాలను రెండు శాతానికి పెంచడం భారతదేశ సిగ్గుపడే అంశం అని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం 26000 లను అమలు చేయాలని చెప్పిన డైరెక్షన్ కూడా పార్లమెంట్ పరిగణలో తీసుకోకపోవడం ఆందోళన కలిగిస్తుందని అన్నారు. కేరళలోని వామపక్ష ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు అమలు అమలు చేస్తున్నట్లు రోజు కూలి ఎనిమిది వందల రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. 2022 నుండి2025 మధ్య గోవాలో గరిష్టంగా 10.56% వేతనం పెరిగి 400 రూపాయలకు చేరిందని అదే కాలంలో ఉత్తరప్రదేశ్ ఉత్తరాఖండ్ రాష్ట్రాలలో 3.02 శాతానికి మాత్రమే వేతనం పెరిగిందని , తెలంగాణ రాష్ట్రంలో 300 రూపాయల నుండి 307 రూపాయలకు మాత్రమే పెరిగింది . ఇంత పెద్ద మొత్తంలో ప్రభుత్వం అమలు చేసే పనిలోనే వేతన వ్యత్యాసాలు ఉండటం. ఈ రకమైన నిర్ణయం పెద్ద ఎత్తున ఆర్థిక అసమానతలు పెరగడానికి దారితీస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో సామాజిక,ఆర్థిక అసమానతలు పెరిగే ప్రమాదం ఉందన్నారు. తక్షణమే కేంద్ర గ్రామీణ మంత్రిత్వ శాఖ పునరాలోచన చేసి పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాన్ని ఎనిమిది వందల రూపాయలకు పెంచాలని పని దినాలను 200 రోజులకు పెంచాలని పట్టణ ప్రాంతాలకు పనిని విస్తరింప చేయాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పులుసు సత్యం, జిల్లా నాయకులు నల్ల మేకల అంజయ్య, కొల్లూరి బాబు, తీగల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



# భగవంతుని నామస్మరణ తోనే మోక్ష ప్రాప్తి



సూర్యాపేట కల్చరల్, ఏప్రిల్ 01 (సూర్య సేన) : భగవంతుని నామ స్మరణను ఎవరైతే ఉచ్చరిస్తారో వారికి భగవంతుని సన్నిధికి చేరడానికి అతి స్వల్ప మైన దారి లభిస్తుందని పురాణములు చెబుతున్నట్లు శ్రీ సంతోషిమాత దేవాలయం అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ తెలిపారు. మంగళ వారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సంతోషిమాత దేవాలయంలో ఉగాది నుండి శ్రీ రామ నవమి వరకు ఏర్పాటు చేసిన శ్రీరామ భజన,శ్రీ లలితా సహస్రనామ పారాయణం కార్యక్రమంలో పాల్గొని వారు భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. రోజు రోజు కు కనుమరుగు అవుతున్న హిందూ సాంప్రదాయం పరిరక్షనకు భగవాన్ నామ సంకీర్తన ఎంతో ఉపయోగపడుతుందన్నారు. వేల సంవత్సరముల నుండి మన సనాతన ధర్మం కొనసాగుతుందని, దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఏక్కడ భగవాన్ నామ సంకీర్తన జరిగిన పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ సంతోషిమాత దేవాలయం ఉపాధ్యక్షులు బెలిదే అశోక్, తాళ్లపల్లి రామయ్య, అకౌంట్స్ నిర్వాహకులు కొత్తా మల్లికార్జున్,అన్నదాన నిర్వాహకులు దేవర శెట్టి సోమయ్య,ఉత్సవ నిర్వాహకులు గోపారపు రాజు,విశ్వహిందూ పరిషత్తు సభ్యులు తోట లచ్చయ్య,శ్రీ సత్య సాయి భజన మండలి చల్లా శ్రీనివాసు, చల్లా సాయి శరణ్ మహిళ భక్తులు బెలిదే అశోక్ లక్ష్మీ,ఈగ విజయలక్ష్మి , బ్రాహ్మణపల్లిశోభ,గుండాసునీత, భారతి,సంధ్య,జగదీశ్వరి, శోభారాణి, పద్మా వతి, దుస్సాపుష్ప, కార్తీక, పున్నమ్మ ,చల్లా పద్మావతీ,ఓరుగంటి లక్ష్మీ,దిండిగం లక్ష్మయ్య,బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# పని చేసే సిబ్బందికి గుర్తింపు

## - పేకాట ఆడుతున్న వారిని పట్టుకున్న కేసులో సిబ్బందికి నగదు రివార్డ్ అందించిన జిల్లా ఎస్పీ నరసింహా ఐపిఎస్

సూర్యాపేట క్రైమ్, ఏప్రిల్ 01 (సూర్య సేన) : 2023 సం. నవంబర్ నెలలో కోదాడ పట్టణంలో ఒక ఇంట్లో పేకాట ఆడుతున్న దానిపై సమాచారం సేకరించి పేకాటరాయుళ్లను అరెస్టు చేసి 68 వేల రూపాయలు సీజ్ చేసి కేసు కోర్టుకు పంపడం జరిగినది. సీజ్ చేసి కోర్టుకు పంపిన 68 వేల రూపాయల నగదులో 34 వేల రూపాయలు పోలీసులకు రివార్డ్ గా ఇస్తూ కోర్టు ఉత్తర్వులు ఇవ్వడం జరిగినది.



దీనిలో బాగా పని చేసిన అప్పటి ఇన్స్పెక్టర్ రాము, ఎస్సై రామాంజనేయులు, కానిస్టేబుల్స్ ఆంజనేయులు, సతీష్, వెంకటేశ్వర్లు, శ్రీను లకు రివార్డ్ అమౌంట్ అను అందించారు.

# నిరుపేదల ఆత్మగౌరవ పథకం సన్నబియ్యం పథకం



## - డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి

చౌటుప్పల్ ప్రతినిధి, ఏప్రిల్ 01 (సూర్యసేన) : సన్న బియ్యం పథకం నిరుపేదల ఆత్మగౌరవ పథకమని, చరిత్రలో నిలిచిపోయే పథకమని డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని 7వ వార్డు లక్కారంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణీ డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి తన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేదలు సైతం పెద్దల మాదిరిగానే సన్న బియ్యం తినాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ఉద్దేశ్యం, సామాన్య ప్రజలకు ఆర్థిక భారం తగ్గించి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా చేయడమే అన్నారు. ఈ పథకం ద్వారా అర్హత గల కుటుంబాలకు నాణ్యమైన బియ్యాన్ని ఉచితంగా పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని, ప్రతి పేద కుటుంబం ఆకలికి గురికాకుండా, పోషకాహారాన్ని సమృద్ధిగా అందుకునేలా ఈ పథకం రూపొందించబడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, వైస్ చైర్మన్ చెన్న గోని అంజయ్య గౌడ్, మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్, సుర్వి నర్సింహా గౌడ్, నాయకులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, కొయ్యడ సైదులు గౌడ్, బొడిగ బాలకృష్ణ గౌడ్, ఉప్పు భద్రయ్య, బొంగు జంగయ్య, పాశం సంజయ్ బాబు, కొరగొని లింగస్వామి, సంధగళ్ళ సతీష్, కుక్కల నరసింహ, పస్తం గంగ రాములు, అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజలు పాల్గొన్నారు.

# దశదినకర్మకు హాజరైన తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి...

సూర్యాపేట, ఏప్రిల్ 01 (సూర్యసేన) : కేపిఆర్ ఫంక్షన్ హాల్ లో కీ?శే? కొడకండ్ల వెంకట్ రెడ్డి దశదినకర్మ కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి హాజరై తన సమీప బంధువు కీ?శే? కొడకండ్ల వెంకట్ రెడ్డి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు.



# ఏప్రిల్ 5న పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ సూర్యాపేటకు రాక



సూర్యాపేట టౌన్, ఏప్రిల్ 01 (సూర్యసేన) : సూర్యపేట జిల్లా కేంద్రంలోని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భవన్ లో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి సూర్యపేట నియోజకవర్గ కార్యకర్తల సమావేశం నియోజకవర్గ ఇన్చార్జి ములకలపల్లి రవి మాదిగ అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ నాయకులు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భవన ఆవిష్కరణ కమిటీ ప్రధాన కార్యదర్శి చింతలపాటి చిన్న శ్రీరాములు మాదిగ లి మాట్లాడుతూ మాదిగ దండోరా ఉద్యమ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ లి నాయకత్వంలో పనిచేస్తూ వారి ఆలోచన విధానం మేరకు సూర్యాపేట పట్టణంలో మాదిగలకు ప్రత్యేకమైన భవనం ఉండాలని ఆలోచన చేసి పెద్దలు గుద్దేటి ఎల్లయ్య మాదిగ నేను ముందుండి మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ మరియు ఎంఆర్పిఎస్ నాయకులతో కలిసి ఈ యొక్క స్థలాన్ని పోరాడి సాధించి దీనిలో భారత దేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ సంక్షేమ భవనాన్ని శ్రేయోభిలాషులు మాదిగ ఉద్యోగస్తులు మాదిగ ఉద్యమకారుల సహకారంతో నిర్మించడం జరిగింది. ఈ భవనాన్ని ప్రారంభించడానికి గౌరవనీయులు మానవతా ఉద్యమాల పితామహుడు దళితుల మహాత్ముడు మాదిగల వర్గీకరణ సాధకుడు ప్రత్యక్ష దైవం లిపద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఏప్రిల్ 5న సూర్యాపేటకు రానున్నారు కావున సూర్యాపేట నియోజకవర్గం పరిధిలో ఉన్న ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మరియు అనుబంధ సంఘాల నాయకులు శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొని, విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ భవన నిర్మాణ ట్రెజరరీ వల్లపట్ల దయానంద మాదిగ, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజన్న మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చింత వినయ్ బాబు మాదిగ, మాదిగ ఉద్యోగుల సమైక్య జిల్లా అధ్యక్షులు వల్లపట్ల కృష్ణ మాదిగ, ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఎర్ర వీరస్వామి మాదిగ,బోడ శ్రీరాములు మాదిగ, గంట బిక్షపతి మాదిగ, మండలాల అధ్యక్షులు మేడి కృష్ణ మాదిగ , బొజ్జ వెంకన్న మాదిగ,తాటిపాముల నవీన్ మాదిగ , కొంగల సైదులు మాదిగ, దైద శ్రీను మాదిగ, చెరుకుపల్లి కిరణ్ మాదిగ, యాతాకుల రఘు మాదిగ, ములుగురి రాజు మాదిగ,చింత మధు మాదిగ, వల్లాస్ నాగేంద్రబాబు మాదిగ పనికర గణేష్ మాదిగ, పంత%శీ% లింగయ్య మాదిగ, దాసరి వెంకన్న మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిఆర్ఎస్ జిల్లా నాయకుని జన్మదిన వేడుకలు

భానుపురి, ఏప్రిల్ 01 (సూర్య సేన) : ఆర్యవైశ్య సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, లయన్స్ క్లబ్ సీనియర్ నాయకులు సూర్యాపేట పట్టణ ప్రముఖ నాయకులు బండారు రాజా కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్. సూర్యాపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆంగోతు భావ్ సింగ్ ఆధ్వర్యంలో జరిగిన జన్మదిన వేడుకలకు నిమ్మల శ్రీనివాస్ గౌడ్ హాజరై మాట్లాడుతూ బండారు రాజా కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్ లో వారు మరెన్నో అత్యున్నత పదవులు అధిరోహించి ప్రజలకు మరింత చేరువ కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు లవకుశ, శ్రీనివాస్ గౌడ్, బాలకృష్ణ,



హరీష్ నవీన్, శ్రవణ్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ బోర్డు పరిరక్షణే ధ్యేయం...



## - ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు

గరిడేపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 01 (సూర్య సేన) : భవన నిర్మాణ కార్మిక సంఘం గరిడేపల్లి మండలం ఆరవ మహాసభ మండల కేంద్రంలోని దిడ్డి సత్యనారాయణ భవన్ ఏఐటీయూసీ కార్యాలయంలో జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు మాట్లాడుతూ సంక్షేమ బోర్డు పరిరక్షణ ధ్యేయంగా పనిచేయాలని నిర్మాణ రంగంలో కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పైన రానున్న రోజుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై మరిన్ని పోరాటాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం కార్మిక చట్టాల హక్కులను కాలరోస్తూ పని గంటల విధానం పెంచుతూ కార్పొరేట్ శక్తుల కొమ్ముకాస్తుందని ఆయన అన్నారు. రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికులు సంక్షేమ బోర్డులో సభ్యులుగా చేరడానికి ఈ ప్రభుత్వం అనేక ఆంక్షల పెడుతూ కాలయాపన చేస్తూ కార్మికుల ఇబ్బందులు గురిచేస్తుందని ఒక కార్మికుడు తాను సంక్షేమ బోర్డులో చేరాలని రెన్యువల్ చేసుకోవాలన్న నెలలు తరబడి ఆఫీసుల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిన పరిస్థితి ఉందని ఇలాంటి పరిస్థితుల నుంచి బయట పడాలంటే పోరాటాల శరణ్యం అని ఆయన పిలుపునిచ్చారు. భవన నిర్మాణ కార్మికులకు ప్రమాద బీమా 10 లక్షల పెంచాలని సహజ మరణాన్ని ఐదు లక్షల వరకు పెంచాలని పెళ్లి కానుక 30 వేల నుండి 50 వేలకు పెంచాలని డెలివరీ కేసుని 50 వేలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మహాసభకు ఎడవల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి త్రిపుర సుధాకర్ రెడ్డి, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జెట్టి ప్రసాద్, నాయకులు రమేష్, మస్తాన్, రవి తదితరులు పాల్గొన్నారు. మహాసభ అనంతరం నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# పోలీసు ప్రజా భరోసా నూతన కార్యక్రమం ప్రారంభం

- జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్
- జిల్లాలో పోలీసు ప్రజా భరోసా కార్యక్రమం లో భాగంగా గ్రామ పోలీసు అధికారి వ్యవస్థ బలోపేతం చేయాలి.
- సైబర్ మోసాలపై, మహిళా భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలి
- అనుభవాలను దృష్టిలో ఉంచుకుని పని చేయాలి
- క్షేత్ర స్థాయిలో జరుగుతున్న ప్రతి అంశంపై సమాచారం, అవగాహన కలిగి ఉండాలి
- రౌడీలపై, కేడీ లపై, షీటర్స్ పై నిరంతర నిఘా ఉంచాలి
- పెండింగ్ కేసుల్లో దర్యాప్తు వేగంగా పూర్తి చేయాలి
- సైబర్ మోసాల్లో నగదు రీఫండ్ చేయాలి, దొంగతనం కేసులు డిటెక్ట్ చేయాలి
- డిఎస్పి, సిఐ లు నిరంతర పర్యవేక్షణ చేయాలి.
- పోలీసు అధికారులకు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపిఎస్

సూర్యాపేట క్రైమ్, ఏప్రిల్ 01 (సూర్యసేన) : సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ అదనపు ఎస్పి నాగేశ్వరరావుతో కలిసి జిల్లా పోలీసు అధికారులతో నెలవారీ పోలీసు అధికారుల సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో పోలీసు ప్రజా భరోసా కార్యక్రమాన్ని ఎస్పీ ప్రారంభించారు. దీనిలో భాగంగా గ్రామ పోలీసు అధికారి వ్యవస్థను బలోపేతం చేసి పటిష్టంగా పని చేసేలా ప్రణాళిక చేయడం జరిగినది. స్టేషన్ పరిధిలో గుర్తించిన గ్రామాల్లో ప్రతి బుధవారం పోలీసు ప్రజా భరోసా కార్యక్రమాన్ని నిర్వహించి గ్రామంలో సమస్యలు గుర్తించడం, చట్టాలపై, భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించడం, సమస్యలు సృష్టించే వ్యక్తులకు కౌన్సిలింగ్ ఇవ్వడం తద్వారా నేరాలను ఆధుపుచేయడం ఉద్దేశ్యం అని ఎస్పీ తెలిపినారు. సమీక్ష లో భాగంగా నేరాల నమోదు, పెండింగ్ కేసులు, కోర్టు మానిటరింగ్ శిక్షలు అమలు, డయల్ 100 కాల్స్, సిటిజన్ ఫీడ్ బ్యాక్ క్యూ ఆర్ కోడ్ పని తీరు, ఫిర్యాదుల పై స్పందన, వాహనాల తనిఖీ, అనుమానిత వ్యక్తుల కదలికలు, రౌడి షిటర్స్ పై నిఘా, రోడ్డు ప్రమాదాల నిర్మూలన, సైబర్ మోసాల్లో నగదు రిఫండ్, దొంగతనాల కేసుల్లో కేసుల డిటెక్షన్ మొదలగు అంశాలను సమీక్షించారు. జిల్లాలో బుధవారం నుండి పోలీసు ప్రజా భరోసా కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేయాలని, గ్రామ పోలీసు అధికారి (వీపిఓ) వ్యవస్థను బలోపేతం చేసి ప్రతి గ్రామంలో విపిఓ ఫోన్ నంబర్ అందుబాటులో ఉంచాలి అని ఆదేశించారు. సిఐ ఆధ్వర్యంలో సర్కిల్ పరిధిలో గల సమస్యాత్మ గ్రామాన్ని గుర్తించి ప్రతి బుధవారం ఒక గ్రామంలో పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమం నిర్వహించాలి. తద్వారా గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నాయి అనేది తెలుస్తుంది. ఏ చిన్న సంఘటనలు జరిగిన పోలీసులకు తెలుస్తుంది, గ్రామ ప్రజలతో కలిసిపోవడం వల్ల సమస్యలు సృష్టించే వారి గురించి తెలుస్తుంది. లోకల్ బాడి ఎన్నికలు వచ్చే నాటికి గ్రామాలు పోలీసు అధీనంలోకి వస్తాయి, ప్రశాంత గ్రామీణ వాతావరణం ఏర్పాటు చేయవచ్చు అన్నారు. పోలీస్ శాఖ అంటే ఎల్లప్పుడూ ప్రజలకు







అందుబాటులో ఉండే అత్యవసర శాఖ అని శాంతిభద్రత రక్షణ, పౌరులు భద్రత ముఖ్య విధి అన్నారు. ఫిర్యాదులపై వేగంగా స్పందిస్తూ బాధితులకు భరోసా కల్పించాలి, ప్రణాళిక ప్రకారం పని చేసి నాణ్యమైన దర్యాప్తు చేయాలి అన్నారు. వర్గ విభేదాలకు సంభందించి భవిష్యత్తులో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా సమాచారం సేకరించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి అన్నారు. పోలీసు స్టేషన్ నందు దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న కేసుల్లో నిపుణుల, అనుభవజ్ఞుల సలహాలు, అధికారుల సూచనలు తీసుకుని పరిష్కరించాలి. గ్రామాలు, కాలనీలు, పట్టణాలు ఇలా ఎక్కడైనా ఏ చిన్న సంఘటన జరిగినా పోలీసులకు సమాచారం వచ్చేలా వనరులు వృద్ధి చేసుకోవాలి, క్షేత్ర స్థాయిలో జరుగుతున్న ప్రతి అమశంపై సమాచారం, అవగాహన కలిగి ఉండాలని అన్నారు. డిఎస్పి లు, సిఐ లు పోలీసు సిబ్బంది విధులపై, కేసుల దర్యాప్తు, స్టేషన్ నిర్వహణ పై నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. సివిల్ ఫిర్యాదుల్లో ఎవ్వరూ గొడవలు పెట్టుకోకుండా ఉండాలని ఇరు వర్గాలకు కౌన్సిలింగ్ ఇచ్చి చట్టపరంగా పరిష్కరించుకోవాలని సూచించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా పని చేయాలి. రౌడీలు, కేడీలు, షిటర్స్ పై నిఘా ఉంచి వారి ప్రస్తుత జీవన విధానం ఎప్పటికప్పుడు నమోదు చేయాలి అన్నారు. మళ్ళీ మళ్ళీ నేరాలకు పాల్పడకుండా, సమస్యలు సృష్టించకుండా బైండోవర్ చేయాలి అన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు కోసం ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి నాగేశ్వరరావు, ఏఆర్ అదనపు ఎస్పీ జనార్ధన్ రెడ్డి, కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి, డిసిఆర్బి డిఎస్పి మట్టయ్య, ఏఆర్ డిఎస్పి నరసింహ చారి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగభూషణం, సీఐ లు చరమంద రాజు, రజిత, శివ శంకర్, రాజశేఖర్, వీర రాఘవులు, రామకృష్ణా రెడ్డి, రఘువీర్ రెడ్డి, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ హారిబాబు, సైబర్ సెక్యూరిటీ ఇన్స్పెక్టర్ లక్ష్మినారాయణ, ఆర్ ఐ నారాయణ రాజు, ఎస్సై లు, సిబ్బంది ఉన్నారు.

# వాయిల సింగారంలో సన్న బియ్యం పథకం ప్రారంభించిన ముసుకు శ్రీనివాస్ రెడ్డి



అనంతగిరి, ఏప్రిల్ 01 (సూర్య సేన) : పేదలకు ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేయటం అనేది చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడతదని అనంతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముసుకు శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం వాయిల సింగారం గ్రామంలో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించి, మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో పేదలని ఆదుకోవాలని లక్ష్యంతో తెల్ల బువ్వ తినాలని పండగ రోజులలో మాత్రమే కాకుండా ప్రతిరోజు కూడా సన్న బియ్యం తోటే తెల్ల బువ్వ తినాలని సన్నబియ్యం పథకం ప్రారంభించినారు దొడ్డు బియ్యాన్ని పేదలు వండుకోవటం లేదు రేషన్ షాపులో ఉచితంగా ఇస్తే ఆ బియ్యం పది రూపాయలకు అమ్ముతున్నారు మళ్లీ మిల్లర్లు అధిక ధరకు విక్రయిస్తున్నారు ప్రతి పేదవాడికి 6 కిలోల సన్న బియ్యం ఇవ్వాలని నిర్ణయించాం పేదలు ఇంట్లో రోజు సన్న బియ్యం వండాలి అని ప్రతిరోజు పేదల కడుపు నింపాలి అని ఈ పథకం దేశంలో మొట్టమొదటిసారి తెలంగాణ ప్రభుత్వం మాత్రమే ఆచరణలో తీసుకుని వచ్చినది అని వారు అన్నారు గ్రామంలో ఉన్నటువంటి పేదవారికి రేషన్ డీలర్లు ఈ పస్థకాన్ని పగడ్బందీగా నిర్వహించాలని వారు కోరారు ఇట్టి కార్యక్రమంలో స్థానిక డీలర్లు వంగవీటి శేఖర్, బొడ్డుపల్లి శ్రీనివాసరావు, సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కొండపల్లి వాసు, మాజీ ఎంపీపీ చుండూరి వెంకటేశ్వర్లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గురుకుల గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి, సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు, సింగిల్ విండో చైర్మన్ బుర్ర వెంకటేశ్వర్లు, ఈదుల కృష్ణయ్య, బుర్ర చిన్న వెంకన్న, గ్రామ శాఖ అధ్యక్షులు కంటి వేణు, వీరబోయిన నాగరాజు, ఆకారపు నరేందర్, గుండ్లపల్లి వెంకన్న, మేళ్లచెరువు



వెంకటయ్య, చుండూరి మురళి, పెద్ద గొల్ల వెంకన్న, ఆకారపు ముత్తయ్య, కొల్లు సుబ్బారావు, బుర్ర నాగమల్లేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సన్నబియ్యం పథకాన్నిప్రారంభించిన ఎమ్మెల్యే మందుల సామెల్

తుంగతుర్తి ప్రతినిధి, ఏప్రిల్ 01 (సూర్య సేన) : తుంగతుర్తి మండల పరిధిలోని వెలుగుపల్లి గ్రామంలో రేషన్ షాప్ నెంబర్ 15 వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉగాది కానుకగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకాన్ని ఆహార భద్రతకార్డు ఉన్న లబ్ధిదారులకు శాసనసభ్యులు మందుల సామేలు ప్రారంభించి పంపిణీ చేశారు. ఈ పథకం కింద రాష్ట్ర జనాభాలో సుమారు 80 శాతం మంది ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం లబ్ధి చేకూరుతుందని రాష్ట్రంలోని పేద ప్రజల ఆహార భద్రతకు తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. దొడ్డు బియ్యం తినేందుకు ప్రజలు అనాసక్తత కనపరచడంతోపాటు దళారులకు కేజీ పదిరూపాయలకు అమ్ముకోవడం వలన పక్కదారి పడుతున్నాయని అన్నారు. వీటన్నింటినీ అధ్యయనం చేసి రాష్ట్ర ప్రభుత్వం సన్నబియ్యం పథకానికి నిర్ణయం తీసుకుందని అన్నారు. అర్హులందరికీ నూతన రేషన్ కార్డులు అందజేస్తామని తెలిపారు. పేద ప్రజలకు సన్న బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్,పిసిసి సభ్యులు గుడిపాటి నరసయ్య,తుంగతుర్తి మార్కెట్ కమిటీ



చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి,వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్ తుంగతుర్తి తహసిల్దార్ దయానంద్, ఎంపీడీవో శేషుకుమార్, తుంగతుర్తి పట్టణ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు, మండల పరిధిలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సంపాదకీయం

బుధవారం, ఏప్రిల్ 2, 2025

# మరింత వేగంగా మహెూన్నత 'దానం'

అన్ని దానాల కన్నా అవయవదానం ఎంతో మహెూన్నతమైనది. గుండె, కాలేయం, ఊపిరితిత్తులు, మూత్రపిండాలు వంటి కీలకమైన అవయవాలను కోల్పోయి చావుబతుకుల్లో కొట్టుమిట్టాడుతున్న అభాగ్యులకు అవయవ దానం జరిగితే వారికి పునర్జన్మ లభించినట్టే. అవయవ మార్పిడికి సంబంధించి 1994 నాటి చట్టానికి సవరణలు చేస్తూ కేంద్ర ప్రభుత్వం 2014 లో తీసుకొచ్చిన టిహెచ్ఒటిఎ తోటా ట్రాన్స్‌ప్లాంటేషన్ ఆఫ్ హూమన్ ఆర్గన్స్ అండ్ టిష్యూస్ యాక్ట్) చట్టాన్ని అమలు చేయడానికి తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు గత సోమవారం శాసనసభలో ఆమోదించడం గొప్ప విశేషం. దీని వల్ల అవయవ దానాలు, మార్పిడులు ఎలాంటి అడ్డంకులు లేక వేగంగా ముందుకు సాగడానికి మార్గం ఏర్పడింది. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ నిర్వహిస్తున్న ఈ జీవన్‌దాన్ కార్యక్రమం ఇప్పుడు విస్తరణకు నోచుకుంటోంది. అయితే ఈ పేరు కొనసాగుతుందో లేక మారుతుందో చెప్పలేం కానీ ఇది స్టేట్ ఆర్గన్ అండ్ టిష్యూ ట్రాన్స్‌ప్లాంట్ ఆర్గనైజేషన్ (ఎస్ఒటిఒ సోటో) గా రూపాంతరం చెందుతుంది. ఆయా రాష్ట్రాల పరిధిలో నేషనల్ ఆర్గన్ ట్రాన్స్‌ప్లాంట్ ప్రోగ్రామ్ విధానాల కింద అవయవ దాతలు, గ్రహీతల వివరాలతో రిజిస్ట్రీ నిర్వహిస్తారు. కావలసిన వారికి అవయవాల కేటాయింపు, తదితర విధులను పక్కాగా అమలు చేస్తారు. ఈ సోటో కీలక బాధ్యతలు దాతలు, గ్రహీతల రికార్డులను పక్కాగా నిర్వహించడమే కాదు అవయవ మార్పిడి సక్రమంగా జరిగేలా అజమాయిషీ చేస్తారు. దీనికి తగ్గట్టు రాష్ట్రంలో అవయవ మార్పిడి కేంద్రాలని నిర్వహిస్తారు. బ్రెయిన్ డెడ్ రోగుల విషయంలో సంబంధిత కుటుంబ సభ్యులను ఒప్పించి, అవయువ దానం ప్రోత్సహిస్తారు. కావలసిన అవయవాలను సేకరించే బాధ్యత తీసుకుంటారు. అలాగే అవయవ దాతలు, గ్రహీతల మధ్య అనుసంధానం బలోపేతం చేస్తారు. ఇప్పుడు రాష్టం లో అవయవ సేకరణ కేంద్రాలు ఎక్కువగా ఏర్పాటవుతాయి. ఇంటెన్సివ్ కేర్ యూనిట్ సౌకర్యం ఉన్న ప్రైవేట్, జిల్లా ఆస్పత్రులు అవయవాలను సేకరించి భద్రపర్చవచ్చు. 'తోటా' వల్ల ఇది వరకు ఉండే నిబంధనలు కొన్ని సరళీకృతం అయ్యాయి. బ్రెయిన్ డెడ్ అయిన లేదా మరణించిన వారి నుంచి అవయవాలను సేకరించి, మార్పిడి చేసేందుకు వీలుగా నిబంధనల్లో మార్పులు జరిగాయి. ఒక కుటుంబంలోని సభ్యులు ఎవరైనా అవయవ దానం చేయడానికి తోటా అనుమతిస్తుంది. కొన్ని రకాల జన్యుపరమైన సమస్యల వల్ల పిల్లలకు కాలేయ మార్పిడి చేయాల్సి వచ్చినప్పుడు వారి తాతలు, అమ్మమ్మలు సులువుగా కాలేయ దానం చేయవచ్చు. 1995 నాటి నిబంధనల ప్రకారం బ్రెయిన్‌డెడ్‌ను ప్రకటించే అధికారం న్యూరోసర్జన్లు, న్యూరోఫిజీషియన్లకు మాత్రమే ఉండేది. ఇప్పుడు కొత్త నిబంధనల ప్రకారం ఫిజీషియన్, సర్జన్, ఇంటెన్సివిస్ట్, అనస్థీషియన్ కూడా బ్రెయిన్ డెడ్‌ను ప్రకటించడానికి అర్హులు. అలాగే అవయవాలను అక్రమ రవాణా లేదా అక్రమ మార్పిడి చేస్తే రూ. 5 వేలు వరకు జరిమానా, మూడేళ్ల వరకు జైలుశిక్ష విధించేవారు. ఇప్పుడు కొత్త నిబంధనల ప్రకారం జరిమానా రూ. కోటి వరకు, జైలుశిక్ష పదేళ్ల వరకు పెంచారు. గతంలో అవయవ దానం అంటే చనిపోయిన వారి కళ్లు దానం చేయడం మాత్రమే అనుకునేవారు. కానీ పదేళ్లలో ప్రజల్లో అవగాహన పెరగడంతో కళ్లతోపాటు ఇతర అవయవ దానాలు కూడా పెరిగాయి. 2020 నుంచి అవయవ దానం చేసిన వారిని పరిశీలిస్తే 41 ఏళ్ల నుంచి 60 ఏళ్ల లోపు వారే ఎక్కువగా ఉన్నారు.గత ఐదేళ్లలో 41 సంవత్సరాల నుంచి 50 సంవత్సరాల లోపు వారు 187 మంది అవయవ దానం చేశారు. 51 నుంచి 60 ఏళ్ల లోపు వారు 190 మంది, 61 నుంచి 70 ఏళ్ల వయసు వారు 88 మంది ఉన్నారు. అవయవ దానం చేసిన యువకుల్లో 21 నుంచి 30 ఏళ్ల లోపు వారు 149 మంది, 31 నుంచి 40 ఏళ్లలోపు వారు 140 మంది ఉన్నారు. 1 నుంచి 10 ఏళ్ల లోపు వారు ఆరుగురు, 11 నుంచి 20 ఏళ్ల లోపు వారు 64 మంది ఉన్నారు. 71 నుంచి 78 ఏళ్ల లోపు వారు 36 మంది ఉంటే, 81 ఏళ్లు పైబడినవారు 2020 లో ఇద్దరు, 2023లో ఒక్కరు తమ అవయవాలను దానం చేశారు. 2020 నుంచి అవయవ దానం చేసిన 863 మందిలో మహిళలు 672 మంది కాగా, పురుషులు కేవలం 191 మంది మాత్రమే ఉండడం గమనార్హం. దేశం మొత్తం మీద అవయవ మార్పిడిలో తమిళనాడు మొదటి స్థానంలో ఉంది.తమిళనాడులో మిలియన్ జనాభాకు 1.9% వంతున అవయవ మార్పిడి ఉంటోంది. ఇది జాతీయ సగటు 0.65 శాతం కన్నా ఎక్కువ. తెలంగాణలో కూడా దీనిపై చైతన్యం పెరిగింది. ఏటా 700 సగటుతో అవయవ మార్పిడి కేసులు నమోదవుతున్నాయి. గత పదేళ్లలో రాష్ట్రంలో అవయవ దానం చేసిన వారి సంఖ్య 1594 వరకు ఉంది.

అవయవ మార్పిడి ద్వారా గత పన్నెండేళ్లలో 6 వేల మంది పునర్జన్మ పొందారు. ఈ ఆరు వేల మందిలో అత్యధికంగా 2394 మందికి కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్సలు జరగ్గా, 1462 మందికి కాలేయం (లివర్) మార్పిడి శస్త్ర చికిత్సలు జరిగాయి. 2013 నుంచి రాష్ట్రంలో గుండె మార్పిడి శస్త్ర చికిత్సలు కూడా జరుగుతున్నాయి.


సూర్యసేన

దినపత్రికలో
అన్ని రకాల ప్రకటనలు
అడ్వర్టైజ్మెంట్స్ మరియు
వార్తల కోసం

సంప్రదించండి: 9951241048


# సికందర్, అండ్ ది 'భాయ్' దట్ వన్స్ వాస్

నిజమైన నీలిరంగు నక్షత్రంలా, సల్మాన్ ఖాన్ స్టార్‌డమ్ అతని స్టార్ బాడీ నుండి విడదీయరానిది. సంవత్సరాలుగా, అభిమానులు గౌరవించేది అతని ఉక్కు, కండలు తిరిగిన శరీరాన్ని. వారికి, సినిమా అంటే అదే. ఆశ్చర్యపోనవసరం లేదు – సినిమా పండితురాలు వైవోన్ టాస్కర్ తన సెమినల్ రచన, స్పెక్టాక్యులర్ బాడీస్‌లో పేర్కొన్నట్లుగా – యాక్షన్ హీరో శరీరం ఎప్పుడూ మాంసం మరియు ఎముక కాదు. ఇది పొరలుగా, ప్రతీకాత్మకంగా, వైరుధ్యాలను కలిగి ఉంటుంది. ఖాన్ పురాణాలు కూడా దానిని అనుసరిస్తాయి. తెరపై తన తొలి రోజుల నుండి, అతను మెదడుపై ధైర్యాన్ని సమర్థించాడు, దేశవ్యాప్తంగా జిమ్‌లను అభయారణ్యాలుగా మార్చాడు. అతని ప్రపంచంలో, కండరాలు ఏకపాత్రాభినయంపై నీడలు వేస్తాయి. నటన చాప్స్ క్రూరమైన బలానికి దారితీస్తాయి. అతని వ్యక్తీకరణల కంటే అతని శరీరాకృతి అతని సంతకంగా మారింది. మరియు అతని నీలిరంగు బ్రాస్‌లెట్ అతని శైలిని నిర్వచించింది. నిజమైన నీలిరంగు నక్షత్రంలా, అతను శరీరానికి ఎంత సేవ చేస్తాడో అంతే సేవ చేస్తాడు.



**వాట్ వన్స్ వాస్**

అయితే ఆశ్చర్యపోనవసరం లేదు, ఖాన్ యొక్క ముగ్గురు డై-హార్డ్ అభిమానుల జీవితాలను అన్వేషించే 2014 డాక్యుమెంటరీ బీయింగ్ భాయిజాన్, దశాబ్దాలుగా ఆ స్టార్ యొక్క మాంటేజ్‌తో ప్రారంభమవుతుంది. అతని శరీరం, చెక్కబడి మరియు మెరుస్తూ, స్క్రీన్‌ను ఆధిపత్యం చేస్తుంది. కానీ త్వరలోనే, స్వరం అభివృద్ధి చెందుతుంది. చింద్వారా అనే చిన్న పట్టణానికి చెందిన యువ అభిమాని షాన్ జిమ్‌లో చెమటతో తడిసిపోతున్నట్లు కెమెరా కనుగొంటుంది. లెన్స్ యొక్క నిష్కపటమైన చూపు ద్వారా, అతని రూపాన్ని ఎక్స్-రే లాగా అధ్యయనం చేస్తారు. అతను తన భక్తి గురించి, తన విగ్రహం లాంటి శరీరాన్ని తయారు చేయాలనే అతని కల గురించి మాట్లాడుతాడు. ఇది ఒక అద్భుతమైన పరిచయం, దాని ఉద్దేశ్యంలో పొరలుగా ఉంటుంది. ఉపరితలంపై, ఇది ఖాన్ యొక్క పురాణాన్ని బలపరుస్తుంది. కానీ ఉపవాచకంగా, ఇది షాన్‌ను ఉన్నతీకరిస్తుంది. ఒక్కసారిగా, భక్తుడు దేవత వలె అదే పీఠంపై నిలుస్తాడు. దాని రన్‌టైమ్ అంతటా, చిత్రం ఖాన్ శరీరానికి తిరిగి వస్తూనే ఉంటుంది – కానీ అతని అభిమానుల స్థిరీకరణ ద్వారా. అలా చేయడం ద్వారా, ఇది స్టార్ మరియు ప్రేక్షకుడి మధ్య దూరాన్ని అస్పష్టం చేస్తుంది. అలా చేయడం ద్వారా, ఇది చూపును కూల్చివేసి, ఐకాన్ మరియు ఆరాధకుడిని సమానంగా బంధిస్తుంది.

**సల్మాన్ ఎందుకు భిన్నంగా ఉన్నాడు**

ఆ కోణంలో, షాన్ లాంటి వ్యక్తిని ఖాన్ లాంటి వ్యక్తికి ఏది బంధిస్తుందో కూడా ఈ చిత్రం పరిశీలిస్తుంది. మిగతా ఇద్దరు ఖాన్‌లు, షారుఖ్ ఖాన్ మరియు ఆమిర్ ఖాన్, ఉదారవాద అనంతర భారతదేశంలో మొబైల్ తరానికి చిహ్నాలుగా మారగా, ఖాన్ స్టార్‌డమ్ ఆ ప్రకృతి దృశ్యంలోని పగుళ్ల నుండే ఉద్భవించింది. షారుఖ్ ఆకాంక్షించే మధ్యతరగతికి ప్రియమైనవాడు, మరియు ఆలోచనాపరుడైన వ్యక్తి హీరో అమీర్. కానీ ఖాన్ పట్టణ భారతదేశంలోని మెరుగుపెట్టిన కారిడార్లలో చాలా అరుదుగా ఆదరణ పొందాడు. కారణాలు చాలా ఉన్నాయి: అతని చిత్రాల ఎంపికల నుండి అతని వ్యక్తిగత జీవితంలోని అల్లకల్లోలం మరియు చట్టపరమైన వివాదాల బరువు వరకు. అతని రాజ్యం ఎప్పుడూ మెట్రోపాలిటన్ మల్టీప్లెక్స్‌లలో నిర్మించబడలేదుబీ అతని నిజమైన పాలన ప్రాంతీయ పట్టణాలు, శివారు ప్రాంతాలు, పట్టణ మురికివాడలు మరియు మొహల్లాలలో ఉంది. తరచుగా ఉదారవాద అనంతర కల అంచులలో చిక్కుకుపోయిన శ్రామిక-తరగతి ముస్లింలకు, ఖాన్ ఒక నక్షత్రం కాదు మరియు మెస్సీయ లాంటివాడు. వారు ఉన్నత చలనశీలత యొక్క రైలు ఎక్కలేని వారు, వారు శ్రేయస్సు యొక్క వాగ్దానం తమను దాటిపోతుండగా పక్క నుండి చూస్తున్నారు. ఆయన సినిమాల్లో, వారు కేవలం వినోదాన్ని మాత్రమే కాకుండా, ధృవీకరణను కూడా కనుగొంటారు. ఆయన సినిమాలో, వారు ఒక రకమైన ఆశను చూస్తారు.

జామియా మిలియా ఇస్లామియాలో ఫిల్మ్ స్టడీస్ ప్రొఫెసర్ అయిన షోహిణి ఘోష్ గమనించినట్లుగా, 1990లలో ఖాన్ స్టార్‌డమ్‌కు ఎదగడం ఆ యుగపు రాజకీయ మరియు సామాజిక అల్లకల్లోలంతో లోతుగా ముడిపడి ఉంది. హిందూ హక్కులు తన శక్తిని ఏకీకృతం చేసుకోవడంతో, భారతీయ ముస్లింలలో ఆందోళనలను పెంచడంతో ప్రజా జీవితం యొక్క మతతత్వం పెరిగింది. శాశ్వత బయటి వ్యక్తులుగా చిత్రీకరించబడిన వారు నిఘా, వేధింపులు మరియు జైలు శిక్ష ముప్పు కింద జీవించారు. భయం మరియు పరాయీకరణ యొక్క ఈ వాతావరణంలో, ఖాన్ సంఘీభావానికి అసంభవమైన చిహ్నంగా ఉద్భవించాడు.

**బాలీవుడ్ యొక్క 'బ్యాడ్ బాయ్'**

చట్టాన్ని తాను అంగీకరించకపోవడం మరియు మీడియా తనను బాలీవుడ్ యొక్క "బ్యాడ్ బాయ్"గా చిత్రీకరించడం ఒక పరిచయ భావాన్ని సృష్టించింది. బహిరంగంగా సిగ్గుపడిన, జైలు పాలైన మరియు ప్రముఖుల రక్షణ కవచం లేని తన స్థాయి కలిగిన స్టార్ యొక్క దృశ్యం చాలా మంది ముస్లింలు అనుభవించిన దుర్బలత్వాన్ని ప్రతిబింబిస్తుంది. తన అత్యున్నత కీర్తితో ఉన్న ఖాన్ కూడా, ఒక ధ్రువీకరించబడిన దేశం యొక్క క్షమించరాని చూపులకు అతీతంగా ఉండకపోతే, అణగారిన వర్గాలకు ఏ ఆశ మిగిలి ఉంది? వారు అతని ఉనికిలో తమ సొంత ధిక్కారాన్ని చూశారు. విభజించబడిన సమాజంలోని చీలికల నుండి పుట్టిన ఈ నిండిన బంధమే అతని అత్యంత అంకితభావ నియోజకవర్గాన్ని స్థిరపరిచింది. బహుశా అందుకే ఖాన్ తన అభిమానులతో ఉన్న బంధం చాలా స్పష్టంగా అనిపిస్తుంది. "సల్మాన్-ఈద్ విడుదల" కేవలం ఒక సినిమా గురించి కాదుబీ ఇది ఒక అనుబంధ క్షణం. అతని ముస్లిం ప్రేక్షకులకు, అవి ముఖ్యమైనవని ఇది గుర్తు చేస్తుంది. వారి కథలు, వారి సంప్రదాయాలు, వారి వేడుకలు, చూడటానికి అర్హమైనవని ఇది గుర్తు చేస్తుంది. మరియు క్లైమాక్స్ వచ్చినప్పుడు, ఖాన్ తన శరీరాన్ని బయటపెట్టి తన శత్రువుతో పోరాడినప్పుడు, చిత్రం కల్పనను అధిగమిస్తుంది. అతని శరీరం వారి భయాలు మరియు వారి ధిక్కారాల ప్రతిబింబంగా మారుతుంది. అతని విజయంలో, వారు బలాన్ని చూస్తారు. అతని ఎత్తులో, వారు ప్రాముఖ్యతను కనుగొంటారు.

**అమ్ముడైన పురుషత్వం**

ఖాన్, అతని స్టార్ బాడీ మరియు అతని అభిమానుల మధ్య మరొక బలమైన ఖండన ఏమిటంటే, బీయింగ్ భాయిజాన్ యొక్క గుండెలో ఉన్న ఇతివృత్తం అయిన పురుషత్వం యొక్క భావనలతో అది ఎలా నిమగ్నమై ఉంటుందో. ఖాన్ చాలా కాలంగా తెరపై మరియు వెలుపల ఒక పురుషాధిక్య ఆదర్శాన్ని ప్రోత్సహించాడు. రీల్ మరియు నిజ జీవితంలో, నేటి తరం "ఆల్ఫా" లేదా "కఠినమైన" వ్యక్తి అని పిలిచే వ్యక్తి యొక్క ఇమేజ్‌ను అతను ప్రొజెక్ట్ చేశాడు. అతని సినిమాలు పురుషత్వం యొక్క సాంప్రదాయ భావనలకు అనుగుణంగా ఉండే ఒక నిర్దిష్ట బ్రాండ్ సంప్రదాయవాదాన్ని ప్రసరింపజేస్తాయి. షబానీ హసన్వాలియా మరియు సమీన్ ఫరూఖీ దర్శకత్వం వహించిన బీయింగ్ భాయిజాన్, భారతదేశంలోని చిన్న పట్టణాల్లో ఖాన్ పురుషాధిక్యత ఆధునిక పురుషత్వాన్ని ఎలా రూపొందిస్తుందో పరిశీలించడానికి బయలుదేరింది. డాక్యుమెంటరీ అంతటా, షాన్, బలరామ్ మరియు భాస్కర్‌లతో కలిసి ఖాన్‌తో వారి లోతైన సంబంధం గురించి స్పష్టంగా మాట్లాడటం మనం చూస్తాము. వారి మాటలలో, ఒక అద్భుతమైన ద్యోతకం బయటపడుతుంది – ఖాన్ తెరపై మహిళలను ఎలా చూస్తాడు అనేది తరచుగా లింగంపై వారి స్వంత దృక్పథాలను తెలియజేస్తుంది. ఉదాహరణకు, షాన్ "స్వచ్ఛమైన మరియు పిరికి" అని వర్ణించే ఒక ఆదర్శ గృహిణిని వివాహం చేసుకోవాలని కలలు కంటాడు. మరోవైపు, బల్రామ్ తెరపై ముద్దు పెట్టుకోవడానికి ఖాన్ నిరాకరించడాన్ని ఆరాధిస్తాడు, దానిని సంయమనం మరియు నైతిక ధైర్యానికి గుర్తుగా చదువుతాడు. వారికి, పురుషుడిగా ఉండటం అంటే వారి హీరో వలె అదే స్టాయిక్ వైఖరిని రక్షించడం, అందించడం మరియు రూపొందించడం. కాబట్టి, ఈ తెలియని ఒప్పందంలో, ఖాన్ పురుషత్వాన్ని ఆరాధించడం మాత్రమే కాదు – అది అంతర్గతీకరించబడింది, కట్టుబడి ఉంది మరియు ప్రచారం చేయబడింది.

**'భాయ్' తగినంతగా ఉపయోగించబడింది**

ఖాన్ పురుష అభిమానం తరచుగా ఆనాటి భిన్నమైన ఆదర్శాలను ఎలా సమర్థిస్తుందో ఈ రీడింగులు సూచిస్తున్నప్పటికీ, మరింత పొరలుగా, విధ్వంసక వివరణ కూడా ఉంది. అతని అభిమానులు అతని పట్ల – అతని శరీరం పట్ల, అతని ఉనికి పట్ల – కలిగి ఉన్న గౌరవం చాలా మంది హెూమోరోటిక్‌కు సరిహద్దుగా భావించే తీవ్రతను కలిగి ఉంటుంది. బీయింగ్ భాయిజాన్‌లో ఒక సమయంలో, ఖాన్ వివాహం చేసుకోకూడదని ఒక అభిమాని తీవ్రంగా ప్రకటించడం యాదృచ్ఛికం కాదు, అది సంఘీభావంతో అవివాహితులుగా ఉన్న తన పురుష అనుచరులపై చూపే అలల ప్రభావాన్ని చూసి భయపడతాడు. ఈ భక్తి కేవలం అభిమానం కాదుబీ ఇది ఒక రకమైన భాయ్-సంకేతం, వారి స్టార్‌తోనే కాకుండా ఒకరినొకరు బంధించే సోదరభావం. ఆశ్చర్యపోనవసరం లేదు, వారు "జై సల్మాన్" అని ప్రతిధ్వనించడంతో పలకరించి విడిపోయారు. అతని పట్ల వారికున్న అనురాగం మిగతావన్నీ మరుగున పడినట్లు ఉంది. ఐటెం నంబర్‌లోని నటికి పెద్దగా ప్రాముఖ్యత లేదుబీ వారి చూపులను ఆక్రమిస్తున్నది ఖాన్ శరీరం. అతని నవ్వు, అతని నృత్యం, అతని కోపం – అతని ప్రతి మెరుపు సరిపోతుంది. ఖాన్ అభిమానం తరచుగా సిగ్గుపడకుండా కనిపించినప్పటికీ, అది పూర్తిగా విమర్శనాత్మకంగా ఉండదని కూడా గమనించాలి. వారి భక్తి విచ్ఛిన్నమవుతుంది, ముఖ్యంగా అతని చర్యలు వారు ప్రేమించే ఇమేజ్‌ను దెబ్బతీసినప్పుడు. 2014 ప్రారంభంలో, అప్పటి ప్రధాన మంత్రి అభ్యర్థి నరేంద్ర మోడీతో తన ఎన్నికల ప్రచారం కోసం ఖాన్ సహకరించడం అతని ముస్లిం అభిమానులను కలవరపెట్టినప్పుడు, ఒక శక్తివంతమైన ఉదాహరణ బయటపడింది. అతని తదుపరి విడుదలైన జై హెూ ఆ తాత్కాలిక అసంతృప్తి ప్రభావాన్ని ఎదుర్కొంది. ఈ విడిపోవడం సినీ పండితుడు రిచర్డ్ డయ్యర్ పనిని గుర్తుకు తెస్తుంది, అతను స్టార్‌డమ్ యొక్క అంతర్గతంగా అస్థిర స్వభావాన్ని అన్వేషించాడు. ఒక స్టార్ ఇమేజ్ ఎప్పుడూ ఏకవచనం కాదు. అది వారి తెరపై వారి ఉనికి, గాసిప్ కాలమ్‌ల ద్వారా తిరిగే కథలు మరియు ప్రజల దృష్టిలోకి జారిపోయే వారి వ్యక్తిగత జీవితాల సంగ్రహావలోకనాల ద్వారా విచ్ఛిన్నమై, నిరంతరం నిర్వచించబడి, పునర్నిర్వచించబడుతుంది. ఖాన్ స్టార్‌డమ్ దీనికి మినహాయింపు కాదు.

**క్షీణిస్తున్న స్టార్?**

ఇప్పుడు, అతని కొత్త ఈద్ విడుదల, సికందర్, గత ఆదివారం థియేటర్లలోకి అధిక ప్రతికూల స్పందనతో రావడంతో, అభిమానులలో మళ్ళీ సంభాషణలు ప్రారంభమయ్యాయి. ఈసారి, అతని అనారోగ్య ఆరోగ్యం మరియు అది ఒకప్పుడు ఆదుకున్న శక్తిని ద్రోహం చేసినట్లు కనిపించే శరీరంపై దృష్టి కేంద్రీకరించబడింది. బాక్సాఫీస్ వద్ద ఇటీవలి దురదృష్టాలు దీని గురించి సూచించాయి, కానీ సికందర్‌ను చూడటం వల్ల ఏదో మసకబారిందనే భావన మరింత పెరిగింది. చురుకుదనం, గతి శక్తి, కండరత్వం – అతని స్టార్‌డమ్ యొక్క అన్ని గుర్తులు – క్షీణిస్తున్నట్లు కనిపిస్తున్నాయి. ఒకప్పుడు అతని అభిమానులందరినీ ఆకర్షించిన చురుకుదనం, నిర్లక్ష్య వైఖరి ఇప్పుడు ఎక్కడా కనిపించదు. మరియు బహుశా అదే అతన్ని నిజమైన నీలి నక్షత్రంగా చేస్తుంది: అతని అనివార్య వంశం నుండి విడదీయరాని పురాణాలు కలిగిన వ్యక్తి.

# ఆరోగ్య సమస్యలు ఉన్నప్పటికీ నితీష్ కుమార్ నియంత్రణలో ఉండటానికి కారణం

1990ల నుండి మిత్రపక్షంగా ఉన్న బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌కు బిజెపి మరోసారి మద్దతును పునరుద్ఘాటించింది. కేంద్ర హెూంమంత్రి అమిత్ షా గత వారం బీహార్‌లో తన రెండు రోజుల పర్యటన సందర్భంగా, రాష్ట్రంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించడానికి బిజెపి మరియు ఎన్డీఏ ఐక్యంగా పనిచేయాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. అమిత్ షా మరియు నితీష్ కుమార్ పాట్నాలో వేదికను పంచుకున్నారు మరియు రాబోయే ఐదు సంవత్సరాలలో వరదలు లేని బీహార్‌ను హామీ ఇచ్చారు. ఇటీవల తమ బాస్ "అస్థిర మరియు అస్థిర" ప్రవర్తన గురించి బహిరంగంగా ఆందోళన చెందుతున్న నితీష్ కుమార్ మరియు అతని జనతాదళ్-యునైటెడ్ (జెడియు) సీనియర్ నాయకులకు ఇది ఉపశమనం కలిగించి ఉండాలి. అమిత్ షా హాజరైన ఒక కార్యక్రమంలో కూడా కుమార్ తన తాజా బహిరంగ తప్పులో, పాట్నాలో కేంద్ర మరియు రాష్ట్ర ప్రాజెక్టుల ప్రారంభోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఒక మహిళ భుజం చుట్టూ చేయి వేయడం కనిపించింది. ఇది ప్రతిపక్ష ఆర్జేడీ (రాష్ట్రీయ జనతాదళ్) నుండి ఎదురుదెబ్బకు దారితీసింది. మార్చి 21న పాట్నాలో జరిగిన ఒక అంతర్జాతీయ క్రీడా కార్యక్రమంలో జాతీయ గీతం ఆలపిస్తున్న సమయంలో ముఖ్యమంత్రి నవ్వుతూ, మాట్లాడుతూ కనిపించిన వీడియో వైరల్ కావడంతో ఆయనపై విమర్శలు వచ్చాయి. బీహార్ ముఖ్యమంత్రి "మానసికంగా లేదా శారీరకంగా స్థిరంగా లేరని" ఆరోపిస్తూ కుమార్‌ను లక్ష్యంగా చేసుకోవడానికి ఈ సంఘటనలు ప్రతిపక్ష ఆర్జేడీ మరియు కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చాయి. ఆయన ఆరోగ్య పరిస్థితి బీహార్‌కు చాలా ఆందోళన కలిగించే అంశంగా అభివర్ణించిన ప్రతిపక్ష నాయకులు, కుమార్ ఆరోగ్య పరిస్థితి దృష్ట్యా ఆయనకు మరో పదవీకాలం ఇవ్వలేమని చెబుతున్నారు. బీహార్‌లో నితీష్ మిత్రపక్షమైన హిందుస్తానీ అవామ్ మోర్చా (లౌకిక)కు చెందిన కేంద్ర మంత్రి జితన్ రామ్ మాంఝీ, "అతనిలో ఎటువంటి తప్పు లేదు" అని నొక్కి చెప్పారు. కుమార్‌పై ప్రతిపక్షాల దాడులు పెరుగుతున్న నేపథ్యంలో, ఆయన నేతృత్వంలో ఎన్నికల్లో పోటీ చేయడంపై బీజేపీ పునరాలోచించుకుంటుందా?

**చాలా ఎక్కువ ప్రమాదం ఉంది. విపక్షాల లక్ష్యం**

ముఖ్యమంత్రి కుమార్ సంచలన వార్తల్లోకి రావడం ఇదే మొదటిసారి కాదు. గత సంవత్సరం, 2024 జాతీయ ఎన్నికల సందర్భంగా ఎన్డీఏ కూటమి తరపున ప్రచారం చేస్తున్నప్పుడు, 545 మంది సభ్యులున్న లోక్‌సభలో ఎన్డీఏ 4,000 కంటే ఎక్కువ సీట్లను గెలుచుకుంటుందని ఆయన అంచనా వేశారు. ఈ వైరల్ క్లిప్‌ను RJD నాయకులు ఆ అనుభవజ్ఞుడైన రాజకీయ నాయకుడిని ఎగతాళి చేయడానికి విస్తృతంగా ఉపయోగించారు. జనవరి 30న అమరవీరుల దినోత్సవం సందర్భంగా మహాత్మా గాంధీకి నివాళులర్పించేటప్పుడు కుమార్ అనుకోకుండా చప్పట్లు కొట్టాడుబీ ఆ ఇబ్బందికరమైన క్షణం కెమెరాలో రికార్డయింది. పాట్నాలో మాజీ ముఖ్యమంత్రి రబ్రీ దేవి – లాలూ యాదవ్ భార్య – ఇంటి వెలుపల కుమార్‌ను ఎగతాళి చేస్తూ పోస్టర్లు వేయడం RJDకి ఇది బాధాకరం.

కాంగ్రెస్ మరియు జన్ సురాజ్ పార్టీ కూడా కుమార్‌ను విమర్శించాయి మరియు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు కేంద్ర హెూంమంత్రి షా ఆయన ఆరోగ్య స్థితి గురించి తెలిసినప్పటికీ, 2025 ఎన్నికలకు ఎన్డీఏ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఆయనను చూపిస్తున్నారని అన్నారు.



అయితే, ఫిబ్రవరి 21న ముగిసిన రెండు నెలల ప్రగతి యాత్రలో నితీష్ కుమార్ అప్రమత్తంగా మరియు చురుగ్గా ఉన్నారని వర్గాలు చెబుతున్నాయి. ఆయన ఉత్తర బీహార్‌లోని 21 జిల్లాలను సందర్శించి ప్రజలతో సంభాషించి, తన పాలన మరియు అభివృద్ధి పనులపై అభిప్రాయాన్ని తెలుసుకున్నారు. బీహార్ అంతటా అభివృద్ధి పనులను సమీక్షించేటప్పుడు మరియు కొత్త ప్రాజెక్టులను ప్రకటించేటప్పుడు కుమార్ పూర్తిగా కమాండ్‌లో ఉన్నట్లు కనిపించింది.

# గ్రామ గ్రామాన ఘనంగా సన్నబియ్యం పంపిణీ...



**గరిడేపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 01 (సూర్య సేన) :** గరిడేపల్లి మండలంలోని అన్ని రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా ప్రారంభించారు. మంగళవారం గరిడేపల్లిలోని రేషన్ షాపుల్లో మండల తాసిల్దార్ బండ కవిత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి, మాజీ ఎంపీపీ పిండం సుజాత శ్రీనివాస్ చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అధ్యక్షులు అంజన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా దేశానికి దిక్సూచిగా తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన పేదవాడికి సన్న బియ్యం పథకం లో భాగంగా ఈరోజు షాపుల వద్ద ప్రజల హర్షాతిరేకాల మధ్య వారి ఆనందానికి సంతోషపడుతున్నారు. ఇది చరిత్రలో తిరుగులేని పథకమని కీర్తించారు. అప్పన్నపేట, కీతవారిగూడెం, గడ్డిపల్లి, రాయినిగూడెం, కాల్వపల్లి, పొనుగోడు, కల్మలచెరువు, సర్వారం తదితర గ్రామాలలో స్థానిక మాజీ సర్పంచులు గ్రామ శాఖ అధ్యక్షులు ఎంతో ఆనంద ఉత్సవాల మధ్య ప్రారంభించారు. ప్రతి పేదవారు ప్రతి రేషన్ షాపుల ముందు పండగ వాతావరణంలా నెలకొంది. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచులు మూలగుండ్ల సీతారామరెడ్డి, యాదవెల్లి చంద్రా రెడ్డి, సుందరి నాగేశ్వరరావు, ఎస్.కె చాంద్, కటికం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం....

**– భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సింగిల్ విండో చైర్మన్ కొలను శంకర్ రెడ్డి**

**రంగారెడ్డి, ఏప్రిల్ 01 (సూర్య సేన) :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను వేలం ద్వారా అమ్ముకోవాలని చేస్తున్న ప్రయత్నాలను భారతీయ జనతా పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మాజీ సింగిల్ విండో చైర్మన్ కొలను శంకర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. మంగళవారం పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేస్తూ భారత రాష్ట్ర సమితి కాంగ్రెస్లు ఇలాంటి చర్యల తో ప్రజా ద్రోహులుగా మిగిలిపోతారని రాష్ట్ర యువత ఉద్యమాలతో సీఎం రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీని అధికారంలో నుండి దించి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. రంగారెడ్డి జిల్లా శేర్లింగంపల్లి మండలం కంచె గచ్చిబౌలిలో 400 ఎకరాలపై యాజమాన్యం తమదైనన్ని ప్రభుత్వం స్పష్టం చేస్తుందని 2004 నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రైవేటు సంస్థకు ఈ భూమిని కేటాయించిందని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు లేని కేసుల్లో చట్టపరంగా గెలవడం ద్వారా తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆ భూమిపై యాజమాన్యాన్ని దక్కించుకుందని ఆ భూమికి సంబంధించిన సృష్టించే ఎటువంటి వివాదాస్పదమైన కోర్టు ధిక్కరణ కిందికి వస్తుందని ప్రభుత్వం చెబుతున్న మాటలన్నీ అబద్ధాలని అన్నారు యూనివర్సిటీ భూములను వేలం వేసేందుకు చేస్తున్న ప్రయత్నాలను విద్యార్థులు ఉద్యోగులు కలిసికట్టుగా ఉద్యమించడానికి



స్వాగతిస్తున్నామని విద్యార్థులపై కేసులు పెట్టడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.

# నిరుపేద కుటుంబాలకు ప్రతి ఒక్కరికి ఆరు కిలోల సన్న బియ్యం పంపిణీ...



**- అదనపు గిర్దావర్ గాలి శ్రీనివాస్**

**హుజూర్నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 01 (సూర్య సేన) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదగా నీటిపారుదల శాఖ మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన ఉగాది సందర్భంగా గత నెల 30వ తారీఖున ప్రతిష్టాత్మకంగా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో భారీ బహిరంగ సభలో నిరుపేద కుటుంబాలకు ప్రతి ఒక్కరికి ఆరు కిలోల సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం జరిగింది. మంగళవారం హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో ఇట్టి మల్ల సువార్త, దాసరి ధన మూర్తి రేషన్ దుకాణాల నందు హుజూర్ నగర్ అదనపు గిర్దావర్ గాలి శ్రీనివాస్ నాయుడు రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క రేషన్ కార్డు హోల్డర్ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సన్న బియ్యం అందకపోతే వెంటనే తమకు ఫిర్యాదు చేయాలని ఆయన వినియోగదారులని కోరారు.



# మట్టిలో మెరిసిన మాణిక్యం కృత్తిక...



**– మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**

**రంగారెడ్డి, ఏప్రిల్ 01 (సూర్య సేన) :** మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట మున్సిపల్ కార్పొరేషన్ కు చెందిన సిద్దాల లావణ్య బీరప్పల కుమార్తె కృత్తిక గ్రూపు 1 పరీక్షలు ఐదవ ర్యాంకు సాధించి తన ప్రతిభను నిరూపించుకుందని రాష్ట్ర మాజీమంత్రి, మహేశ్వరం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆమెను శాలువతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సవిత ఇంద్రారెడ్డి మాట్లాడుతూ మట్టిలో మెరిసిన మాణిక్యం లాంటి కృత్తిక కష్టానికి లభించే ఫలితానికి ప్రతీ కానీ ఆమె భవిష్యత్తులో ఉన్నతమైన పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మీర్పేట మున్సిపల్ కార్పొరేషన్ కు చెందిన పలువురు నాయకులు ప్రముఖులు పాల్గొని కృత్తికను అభినందించారు.

# రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని ఖండిస్తున్న సిపిఎం



**తుంగతుర్తి ప్రతినిధి, ఏప్రిల్ 01(సూర్య సేన) :** హైదరాబాదులోని సెంట్రల్ యూనివర్సిటీలోని 400 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం వేలం వేయడాన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని విఎన్ భవనంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సెంట్రల్ యూనివర్సిటీలోని 400 ఎకరాల భూమిని చదును చేసి రాష్ట్ర ప్రభుత్వం వేలం వేయాలని నిర్ణయించుకోవడం మంచి పద్ధతి కాదని ఇప్పటికే సిపిఎం పార్టీ పలు విధాలుగా నిరసన వ్యక్తం చేస్తుందని అన్నారు. మండల కేంద్రాలలో సిపిఎం పార్టీ శ్రేణులను ముందస్తు అరెస్టు చేయడం జరిగిందని ఇది చట్ట వ్యతిరేకమని ప్రశ్నించే గొంతుకలను నివారించడం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నప్పుడు సిపిఎం పార్టీ వ్యతిరేకిస్తుందని అన్నారు. సిపిఎం పార్టీ నాయకత్వాన్ని ఎక్కడికక్కడ అరెస్టు చేయడం యూనివర్సిటీలోని భూమి వేలాన్ని నిరసిస్తూ బుధవారం సిపిఎం పార్టీ పిలుపుమేరకు అన్ని మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమం ఉంటుంది కావున తుంగతుర్తి మండల కేంద్రంలో జరిగే నిరసన కార్యక్రమానికి సిపిఎం పార్టీ కార్యకర్తలు మేధావులు ఇతర నాయకులు హాజరై ప్రభుత్వ భూమిని కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# రైతులను ఇంకెన్నిసార్లు మోసం చేస్తారు: రైతు భరోసాపై హరీశ్‌రావు..

**హైదరాబాద్ ఏప్రిల్, 1 (సూర్యసేన ప్రతినిధి):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు మరోసారి ఫైరయ్యారు. ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కడం, మాటిచ్చి మోసం చేయడం, నాలుక మడతేయడం రేవంత్ రెడ్డికి అలవాటుగా మారిందంటూ మండిపడ్డారు. రైతు భరోసాపై ఎక్స్ వేదికగా సిఎం రేవంత్ పై తీవ్ర విమర్శలు చేశారు. "మార్చి 31 కల్లా రైతు భరోసా డబ్బులు రైతులందరి ఖాతాల్లో వేస్తామని జనవరి 26న గొప్పగా ప్రకటించారు. మొన్నటి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లోనూ మార్చి 31 నాటికి రైతులందరికీ భరోసా డబ్బులు ఇస్తామని చెప్పారు. మాటలు ఘనంగా ఉంటే, చేతలు హీనంగా ఉన్నాయి. మాటలు కోటలు దాటితే.. అడుగు గడప దాటడం లేదు. ముఖ్యమంత్రి మాటలు నమ్మి ఉగాది వేళ ఆశగా ఎదురుచూసిన రైతులకు చేదు అనుభవమే ఎదురైంది" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. "కేసీఆర్.. నాట్ల సమయంలో రైతు బంధు ఇస్తే, రేవంత్ రెడ్డి కోతల సమయం వచ్చినా రైతు భరోసా ఇవ్వడం లేదు. మోసమే తన విధానంగా మార్చుకున్న రేవంత్ రెడ్డి రైతుల్ని అన్ని కోణాల్లో దగా చేస్తున్నడు. రుణమాఫీని దారుణ వంచనగా మార్చిండు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అడుగు ముందుకు పడటం లేదు..డేట్లు మారుతున్నాయి.. డెడ్ లైన్లు మారుతున్నాయి తప్ప..



రైతులకు ఇచ్చిన హామీలు మాత్రం నెరవేరడం లేదు. కెన్నిసార్లు మోసం చేస్తారు రేవంత్‌రెడ్డి?. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లు, అసెంబ్లీలో ప్రకటించినట్లు రైతులందరికీ రుణమాఫీ చేసేదాకా, రైతు భరోసా ఇచ్చే దాకా బిఆర్ఎస్ పార్టీ నిన్నూ, నీ కాంగ్రెస్ పార్టీని వెంటాడుతూనే ఉ ంటుంది. ఎక్కడికక్కడ నిలదీస్తూ, మీ వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగడుతూనే ఉంటుంది" అని హరీశ్‌రావు అన్నారు.


# ఐఎంజి సంస్థకు ఆ భూములను చంద్రబాబు కేటాయించారు: చామల

**హైదరాబాద్ ఏప్రిల్, 1 (సూర్యసేన ప్రతినిధి):** గతంలో ఐఎంజి సంస్థకు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆ భూమిని కేటాయించారని కాంగ్రెస్ ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి గుర్తు చేశారు. హెచ్‌సియు దగ్గర ఉన్న 800 ఎకరాలు ప్రభుత్వ భూమి అని తెలిపారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ ఆర్ సర్కార్ ఆ భూములను వెనక్కి తీసుకుందని, 19 ఏళ్లుగా భూములు వివాదంలో ఉండడంతో చెట్లు పెరిగాయని చామల స్పష్టం చేశారు. అటవీ భూములంటూ తప్పుదారి పట్టిస్తున్నారని, బిఆర్ఎస్, బిజెపి తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. బిజెపి, బిఆర్ఎస్ నాయకులు విద్యార్థులను రెచ్చగొడుతున్నారని చామల మండిపడ్డారు. హెచ్‌సియు భూములను అమ్మవద్దని విద్యార్థుల సంఘాలు ఆందోళన చేపట్టాయి. ఇవాళ యూనివర్సిటీ బంద్ కు విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చాయి. బిజెవైఎం, ఎస్ఎఫ్ఐ నాయకులు హెచ్?సీయూ ముట్టడికి వస్తారనే సమాచారంతో పోలీసులు అలర్ట్ అయ్యారు. యూనివర్సిటీ పరిసరాల్లోకి ఎవరినీ పోలీసులు రానివ్వడంలేదు. యూనివర్సిటీ భూములను పరిశీలించేందుకు వస్తున్న బిజెపి ఎమ్మెల్యేలను పోలీసులు అరెస్ట్ చేశారు. హెచ్?సియు వద్ద భారీగా పోలీసుల మోహరించారు.



# రాష్ట్రంలో 5 రోజుల పాటు వర్షాలు..

**హైదరాబాద్ ఏప్రిల్, 1 (సూర్యసేన ప్రతినిధి):** తెలంగాణకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వర్ష సూచన చేసింది. రానున్న ఐదు రోజుల పాటు రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని ప్రకటించింది. భూ ఉపరితలం వేడెక్కడంతో పాటు ద్రోణి ప్రభావం వల్ల రాష్ట్రంలోని పలు పలు ప్రాంతాల్లో 5 రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది.రేపు, ఎల్లుండి.. ఉత్తర, పశ్చిమ తెలంగాణ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వడగండ్ల వర్షం




కురిసే చాన్స్ ఉందని పేర్కొంది. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు కూడా వీస్తాయని తెలిపింది.

# ఆన్‌లైన్ బెట్టింగ్ స్కామ్.. సిబిఐ ఎఫ్ఐఆర్‌లో మాజీ సిఎం పేరు

**హైదరాబాద్ ఏప్రిల్, 1 (సూర్యసేన ప్రతినిధి):** మహాదేవ్ యాప్ ఆన్‌లైన్ బెట్టింగ్ స్కామ్ కేసులో కీలక పరిమాణం చోటుచేసుకుంది. బెట్టింగ్ స్కామ్‌పై జరుగుతున్న దర్యాప్తులో భాగంగా కేంద్ర దర్యాప్తు సంస్థ (సిబిఐ) తన ఎఫ్ఐఆర్‌లో ఛత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి భూపేశ్ బాఘేల్ పేరును పేర్కొంది. ఛత్తీస్‌గఢ్ ఆర్థిక నేరాల విభాగం (ఇఒడబ్ల్యూ) దాఖలు చేసిన ఎఫ్ఐఆర్‌లో బాఘేల్ పేరును చేర్చింది. ఇప్పుడు సిబిఐ కేసులోనూ ఆయన పేరును చేర్చడం జరిగింది. సిబిఐ ఇటీవల ఛత్తీస్‌గఢ్, భోపాల్, కోల్‌కతా, ఢిల్లీ అంతటా 60కి పైగా ప్రదేశాలలో విస్తృత దాడులు నిర్వహించింది. రాజకీయ నాయకులు, అధికారులు, పోలీసు అధికారులు, బెట్టింగ్ ప్లాట్‌ఫామ్‌తో సంబంధం ఉన్న ఇతర వ్యక్తుల ఆస్తులను లక్ష్యంగా చేసుకుని ఈ సోదాలు చేసింది.

**మహాదేవ్ యాప్ స్కామ్ అంటే ఏమిటి?**

మహాదేవ్ బుక్ అనేది రవి ఉప్పల్, సౌరభ్ చంద్రకర్ ప్రోత్సహించిన ఆన్‌లైన్ బెట్టింగ్ ప్లాట్‌ఫామ్. వీరిద్దరూ తమ అక్రమ బెట్టింగ్ నెట్‌వర్క్‌ను సాఫీగా నిర్వహించడానికి ప్రభుత్వ అధికారులకు పెద్ద మొత్తంలో డబ్బులు చెల్లించారని దర్యాప్తులో తేలింది. ఈ కేసును మొదట ఛత్తీస్‌గఢ్ ఆర్థిక నేరాల విభాగం (ఇఒడబ్ల్యూ) దర్యాప్తు చేసింది. తరువాత, రాష్ట్ర ప్రభుత్వం.. సీనియర్ అధికారులు, ఇతర కీలక నిందితుల ప్రమేయంపై



సమగ్ర దర్యాప్తును నిర్ధారించడానికి దానిని %జదీ×%కి అప్పగించింది.

# వెనక్కి తగ్గిన ప్రభుత్వం...

## హెచ్‌సియు భూములు తీసుకోవడం లేదని ప్రకటన



# ఇంచు భూమి తీసుకోలేదు

**1వ పేజీ తరువాయి**

యూనివర్సిటి(హెచ్‌సియూ) కి చెందిన ఒక్క ఇంచు భూమిని కూడా ప్రభుత్వం కబ్జా చేయలేదని వారు స్పష్టం చేశారు. అదేవిధంగా ఇప్పటి వరకు ఒక్క ఎకరం భూమిపై కూడా యూనివర్సిటీకి చట్టబద్ధ హక్కులు లేవు అని తెలిపారు. కంచె గచ్చిబౌలి 400 ఎకరాలు సమస్యను పరిష్కరించాలని యూనివర్సిటీ విద్యార్థులు, సిబ్బంది ఎంతో కాలంగా కోరుతున్నప్పటికీ పదేండ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ పట్టించుకోలేదని, ఇప్పుడు ఉద్దేశ్యపూర్వకంగా కుట్రబుద్ధితో పని గట్టుకొని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంపై విషప్రచారం చేస్తున్నారని విమర్శించారు. 2003లో అప్పటి ప్రభుత్వం చేసిన తప్పిదాన్ని మేం అధికారంలోకి వచ్చాకా సరిదిద్దామని, తమ ప్రభుత్వం చట్టబద్ధంగానే ముందుకు వెళ్తుందని, తప్పుడు ప్రచారంతో విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బంది, పర్యావరణ ప్రేమికులు ఆందోళన కు గురి కావొద్దని వారు విజ్ఞప్తి చేశారు.

**భట్టి, దుద్దిళ్ళ పూర్వ విద్యార్థులు**

హెచ్‌సియూ పూర్వ విద్యార్థులుగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, దుద్దిళ్ల శ్రీధర్‌బాబులకు పూర్తి వివరాలు తెలుసునని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. వారం రోజుల కిందట యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్ తో ప్రత్యేకంగా సమావేశమై వారి విజ్ఞప్తి మేరకు మా ప్రభుత్వం యూనివర్సిటీకి భూములపై నిబంధనల ప్రకారం చట్టబద్ధ హక్కులు కల్పించేందుకు చొరవ తీసుకుంటున్నట్లు మంత్రి పొంగులేటి వివరించారు. ప్రస్తుతం అక్కడ ఉన్నటువంటి నేచరల్ రాక్ ఫార్మేషన్స్, సహజ సిద్ధంగా ఏర్పడిన నీటి వనరులను కనుమరుగు చేస్తున్నామంటూ కొందరూ చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదని ఉపముఖ్యమంత్రి భట్టి, మంత్రులు పొంగులేటి, దుద్దిళ్ళ స్పష్టం చేశారు. అక్కడ ఉన్న పకృతి సంపదను పరిరక్షించేందుకు పక్కా కార్యాచరణతో ప్రభుత్వం ముందుకు వెళున్నట్లు తెలిపారు.

**ఆందోళనకు గురికావొద్దు**

కంచె గచ్చిబౌలి లోని సర్వే నంబర్ 25లోని 400 ఎకరాల భూముల విషయంలో ప్రజలకు వాస్తవాలు వెల్లడించాలని ఉదయం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సమక్షంలో జరిగిన సమావేశంలో నిర్ణయం తీసుకుని మీడియా ముందుకు వచ్చినట్లు వారు వెల్లడించారు. ప్రైవేటు వ్యక్తి చేతుల్లో ఉన్న భూమిపై న్యాయస్థానాల్లో గట్టి వాదనలు వినిపించి వాటిని కాపాడి ప్రజలకు ఆస్తిగా సమకూర్చామని తెలిపారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కి చెందిన ఇంచు భూమిని కూడా ప్రభుత్వం తీసుకోబోదని, సర్వే నెంబర్ 25లో ఉన్న 400 ఎకరాల భూమి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించింది కాదని వారు వివరించారు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్న గత పాలకులు ఈ భూమిని కాపాడే విషయాన్ని గాలికొదిలేశారు తెలిపారు. ప్రజలకు సంపద సృష్టించడానికి ఆ భూములను టీజీఐఐసీకి అప్పగించినట్లు చెప్పారు.

**వాస్తవాలు ఇవి**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి కేటాయించిన 534.28 ఎకరాల భూమిని 2004 ఫిబ్రవరి 03న రెవిన్యూ అధికారులకు అప్పగించగా, వారు గోపన్ పల్లి గ్రామంలోని సర్వే నెంబర్ 36 లో 191.36 ఎకరాలు సర్వేనెంబర్ 37 లో 205.20 ఎకరాలను హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కి అప్పగించి భూ బదలాయింపు చేసుకున్నారని మంత్రులు తెలిపారు. భూ బదలాయింపు జరిగిన తర్వాత అప్పటి ప్రభుత్వం కంచ గచ్చిబౌలిలోని సర్వే నెంబర్ 25లో ఉన్న 400 ఎకరాల భూమిని బిల్లీ రావు అనే వ్యక్తి ప్రాతినిథ్యం వహించిన ఐఎం జి ఫ్లోరిడాకు చెందిన ఐఎంజి భారత్ అనే క్రీడా నిర్వహణ సంస్థకు కేటాయించారని తెలిపారు. ప్రభుత్వం ఒప్పందం మేరకు ఆ భూమిలో ఎలాంటి కార్యకలాపాలు చేపట్టకపోవడంతో రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రజా శ్రేయస్సుకు వ్యతిరేకంగా కోట్లాది విలువైన 400 ఎకరాల భూమిని ఐఎంజి భారత్ కు కేటాయించడాన్ని రద్దు చేశారని తెలిపారు. అప్పటి ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయాన్ని ఐఎంజి భారత్ సవాల్ చేస్తూ హైకోర్టులో WP NO 24781 ద్వారా రిట్ పిటిషన్ దాఖలు చేశారని చెప్పారు. ఐఎంజి భారత్ వేసిన రిట్ పిటిషన్ పై అప్పటి ముఖ్యమంత్రులు రాజశేఖర్ రెడ్డి, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డిలు న్యాయస్థానంలో మంచి అడ్వకేట్లు నియమించి ప్రభుత్వపరంగా వాదనలు వినిపించారని వివరించారు. మన వనరులు మనకే కావాలని, ఆస్తిత్వం, ఆత్మగౌరవం కోసం దశాబ్దాలుగా పోరాటం చేసి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన గత పాలకులు ప్రైవేటు వ్యక్తి చేతుల్లో ఉన్న ఈ భూమిని ప్రభుత్వానికి తీసుకువచ్చే విషయాన్ని పట్టించుకోకపోగా గాలికి వదిలేశారని విమర్శించారు. కోట్లాది విలువైన ఈ భూమి ప్రైవేటు వ్యక్తి చేతుల్లోనే ఉంటే మరో రకంగా గత పాలకులు వారి చేతుల్లోకి తెచ్చుకోవాలనే కుట్రతోనే న్యాయస్థానంలో నిబద్ధతతో కొట్లాడ లేదన్నారు. ప్రైవేట్ వ్యక్తి చేతుల్లో ఉన్న 400 ఎకరాల భూమి రాష్ట్ర సంపద, ప్రజల ఆస్తిగా భావించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తో సహా రాష్ట్ర మంత్రి మండలి ఆలోచన చేసి ఎట్టి పరిస్థితిలో ఈ భూమి ప్రైవేటు వ్యక్తి చేతుల్లోకి పోనివ్వకుండా ప్రజలకు సంపద సృష్టించే ఆస్తిగా ఇవ్వాలని నిర్ణయం తీసుకుందన్నారు. మంచి న్యాయవాదులను నియామకం చేసి న్యాయస్థానంలో కొట్లాడి వేల కోట్ల విలువైన భూమిని రాష్ట్రానికి తీసుకొచ్చామని ఇది ప్రజల విజయమని అన్నారు.

**ఉద్దేశ్యపూర్వకంగా నిందలు**

ప్రైవేట్ వ్యక్తి చేతుల్లో అన్యాక్రాంతమైన వేల కోట్ల విలువైన భూమిని కాపాడి ప్రజలకు ఆస్తిగా ఇచ్చిన ప్రజా ప్రభుత్వాన్ని శభాష్ అని ప్రశంసించాల్సిన బిజెపి, బిఆర్ఎస్ ప్రతిపక్షాలు విమర్శించడం విడ్డూరంగా ఉందని మంత్రులు వ్యాఖ్యానించారు. గత పాలకుల మాదిరిగా ప్రజా ప్రభుత్వం స్పందించకుంటే వేలాది కోట్ల విలువైన 400 ఎకరాల భూమి ప్రైవేట్ వ్యక్తి చేతుల్లో అన్యాక్రాంతం అయ్యి ఉ ండేది కాదా అని వారిని ప్రశ్నించారు. ప్రైవేటు వ్యక్తి నుంచి తీసుకువచ్చిన భూమిని రాష్ట్ర ప్రజలకు ఆస్తిగా సృష్టించాలని, లక్షల మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న తాపత్రయంతో రెవెన్యూ శాఖ నుంచి టీజీఐఐసీ కి అప్పగించామే తప్ప ఇందులో ఎవరికీ ఎలాంటి వ్యక్తిగత స్వార్థం లేదని స్పష్టం చేశారు. ఆనాటి కాంగ్రెస్ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్ రెడ్డి హైటెక్ సిటీ లో ఫేస్ 1, ఫేస్ 2కి పునాదులు వేయడం వల్లనే హైదరాబాద్ గ్లోబల్ సిటీగా మారడం వల్ల అనేక ఐటీ సంస్థలు నగరానికి వచ్చి కంపనీలు పెట్టడం వల్ల లక్షల మంది యువతకు ఉద్యోగాలు దొరికాయని తద్వారా హైదరాబాద్ మహానగరం అభివృద్ధి చెందిందన్నారు. అదే తరహాలో కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల్లో సంపద సృష్టించడం యువతీ యువకులకు ఉద్యోగాలు కల్పించాలన్న ఆలోచనతో దాని అభివృద్ధి చేస్తున్నామే తప్ప ఇందులో ప్రభుత్వానికి ఎలాంటి స్వార్థం లేదని వివరించారు. టీజీఐఐసీ తయారు చేసిన డ్రాఫ్ట్ లేఔట్ లో ఈ భూముల్లో ఉన్న న్యాచురల్ రాక్ ఫార్మేషన్స్, దాని లో భాగంగా మష్రూమ్ రాక్ ను కాపాడడానికి ప్రత్యేక చర్యలు గైకొనడంలో భాగంగా ఈ ప్రాంతాలను లే అవుట్ నుండి మినహాయించామని చెప్పారు. పొల్యూషన్ ఫ్రీ నగరంగా హైదరాబాద్ ఉండాలని పర్యావరణ సమతుల్యతను కాపాడటానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వివరించారు. ప్రైవేటు వ్యక్తి చేతుల్లో అన్యాక్రాంతం కాకుండా పోరాటం చేసి కాపాడిన ఈ భూమిని ప్రజలకు ఆస్తిగా ఇవ్వడానికి ప్రజా ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాన్ని కొన్ని రాజకీయ పార్టీలు వారి మీడియా సంస్థల ద్వారా సోషల్ మీడియా ద్వారా పెద్ద ఎత్తున చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు అర్థం చేసుకొని తిప్పి కొట్టాలని విజ్ఞప్తి చేశారు. కొంతమంది వ్యక్తుల ప్రయోజనాల కోసం రాష్ట్ర సంపదను తాకట్టు పెట్టమని ప్రజల ఆస్తిని వారి చేతుల్లోకి పోనివ్వమన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీతో నాకు వ్యక్తిగతంగా బాండింగ్ ఉందని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ మరింత అభివృద్ధి చెందాలని అందుకు కావలసిన సహకారం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని, అక్కడ చదివిన ప్రతి విద్యార్థికి బయటకు రాగానే ఉద్యోగాలు రావాలని, మంచి భవిష్యత్తు ఉండాలని మా ప్రభుత్వం కోరుకుంటుందని ముగ్గురు మంత్రులు వివరించారు.

# నేడు లోక్‌సభకు వక్ఫ్ బిల్లు

**1వ పేజీ తరువాయి**

ఆ సమయంలో బిల్లును విస్తృత చర్చలకో సం సంయుక్త పార్లమెంటరీ కమిటీ పరిశీలనకు పంపాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. కమిటీ లో విస్తృత స్థాయి చ ర్చల అనంతరం కేంద్ర ప్రభుత్వం బిల్లులో కమిటీ సిఫార్సు చేసిన పలు మార్పులు, చేర్పులను ఆమోదించింది. బిల్లును కూలంకషంగా చర్చించేందుకు 12 గంటల పాటు చర్చకు అనుమతించాలని బీఏసీ సమావేశంలో ప్రతిపక్ష పార్టీలు డి మాండ్ చేయగా, ఇంకా పలు కీలకమైన అంశాలపై చర్చకు వీలుగా చర్చా సమయాన్ని కుదించాలని ప్రభుత్వం సూచించింది. చర్చా సమయంపై బీఏసీ సమావేశంలో ప్రభుత్వం, ప్రతిపక్షాల మధ్య వాడి వేడి చర్చ కారణంగా ప్రతిపక్ష సభ్యులు వాకౌట్ చేశారు. నాలుగు నుంచి ఆరు గంటలపాటు బిల్లుపై చర్చజరగాలని కొన్నిపార్టీలు సూచించగా, ప్రధాన ప్రతిపక్షాలు 12 గంటలపాటు చర్చకు పట్టుపట్టాయని మంత్రి కిరణ్ రిజిజు మీడియాకు తెలిపారు. బిల్లు ప్రాముఖ్యం, సభ్యుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్న స్పీకర్ ఓం బిర్లా ఈ అంశంపై 8 గంటలపాటు చర్చ జరగాలని నిర్ణయించారు. బీఏసీ సమావేశం నుంచి ప్రతిపక్ష సభ్యులు వాకౌట్ చేయడం ఆశ్చర్యం పరచిందని మంత్రి అన్నారు. బుధవారం నాడు ప్రశ్నోత్తరాల సమయం ముగిసిన తర్వాత మధ్యాహ్నం 12 గంటలకు బిల్లుపై సభ చర్చిస్తుంది. మంత్రి కిరణ్ రిజిజు బిల్లును ప్రవేశపెట్టి, చర్చించి, ఆమోదించవలసిందిగా సభ్యులను కోరతారు. కొన్ని పార్టీలు గందరగోళం సృష్టించడం ద్వారా చర్చ నుంచి పారి పోతున్నాయని మంత్రి వ్యాఖ్యానించారు.

మోదీ సర్కార్ తన ఎజెండాను బలవంతంగా, ఏకపక్షంగా రుద్దేందుకు ప్రయత్నిస్తోందని లోక్ సభలో కాంగ్రెస్ డిప్యూటీ నాయకుడు గౌరవ్ గొగోయ్ అన్నారు. ఓటరు కార్డు– ఆధార్ సీడింగ్ పై చర్చించాలన్న డిమాండ్ ను ఆమోదించలేదన్నారు. అందుకే ప్రతిపక్షాలు బీఏసీ సమావేశంనుంచి వాకౌట్ చేశాయని తెలిపారు. అక్కడ ప్రతిపక్షాల మాటకు విలువలేదని ఆయన ఆరోపించారు. లోక్ సభ బిల్లును ఆమోదించిన తర్వాత ఆ విషయాన్ని రాజ్యసభకు తెలియజేస్తామని, తద్వారా నిర్ణయం తీసుకుంటామని రిజిజు తెలిపారు. వక్ఫ్ సవరణబిల్లును ప్రతిపక్ష పార్టీలన్నీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఈ బిల్లు రాజ్యాంగ విరుద్ధమని, ముస్లిం కమ్యునిటీ ప్రయోజనాలకు భంగకరమని ప్రతిపక్షాలు వాదిస్తున్నారు. బిల్లుకు వ్యతిరేకంగా పలు ముస్లిం సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీలు జరుగుతున్నాయి. కాగా, బిల్లు మనదేశంలోని వక్ఫ్ ఆస్తుల నిర్వహణ మెరుగుపరచేందుకే చేపడుతున్నట్లు ప్రభుత్వం చెబుతోంది. పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ఏప్రిల్ 4తో ముగుస్తాయి. ఇదిలావుండగా నేడు లోక్‌సభలో వక్ఫ్ సవరణ బిల్లు ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో బిజెపి, కాంగ్రెస్ తమతమ పార్టీ ఎంపిలకు విప్ జారీ చేశాయి. ఈ మూడు రోజులు సభకు తప్పనిసరిగా హాజరుకావాలని అందులో పేర్కొన్నాయి.

**అడ్డుకోడానికి ఇండియా కూటమి వ్యూహం**

లోక్‌సభలో చర్చకు వస్తున్న వివాదాస్పద వక్ఫ్ బిల్లును ఏకోన్ముఖంగా వ్యతిరేకించడానికి విపక్ష ఇండియా కూటమి ఒకే తాటిపై నిలిచింది. ఈమేరకు మంగళవారం ఉమ్మడి వ్యూహాన్ని రూపొందించాయి. సభలో వ్యూహాన్ని ఎలా సాగించాలో చర్చించడానికి పార్లమెంట్ హౌస్‌లో విపక్షాలన్నీ సమావేశమయ్యాయి. కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, కెసి వేణుగోపాల్, సమాజ్‌వాది పార్టీ నేత రామ్‌గోపాల్ యాదవ్, ఎన్‌సిపి నేత సుప్రియా సూలే, టిఎంసి కళ్యాణ్ బెనర్జీ, ఆప్ నాయకుడు, సంజయ్ సింగ్ సమావేశానికి హాజరు అయ్యారు. డిఎంకె నేత టిఆర్ బాలు, తిరుచి శివ , కనిమొళి, ఆర్‌జెడీ నేత మనోజ్‌కుమార్ ఝా, సిపిఎం నేత జాన్ బ్రిట్టాస్, సిపిఎం నేత సందోష్ కుమార్ పి, ఆర్ఎస్‌పి నాయకుడు ఎన్‌కె ప్రేమ్‌చంద్రన్, వైకో తదితరులు కూడా సమావేశంలో పాల్గొన్నారు.

**కట్టుదిట్టమైన భద్రత**

న్యూఢిల్లీ: లోక్‌సభలో బుధవారం వక్ఫ్(సవరణ) బిల్లుపై చర్చ జరుగనున్నది. ఈ నేపథ్యంలో సంఘవ్యతిరేక శక్తులు శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా ఉండేందుకు అనేక సున్నిత ప్రాంతాల్లో భద్రతను ఢిల్లీ పోలీసులు కట్టుదిట్టం చేశారు. 'సున్నితమైన ప్రాంతాలలో శాంతిభద్రతలను కాపాడటానికి, మేము రాత్రి గస్తీని ముమ్మరం చేసాము, అదనపు బలగాలను మోహరించాము' అని పేరు తెలుపడానికి నిరాకరించిన ఓ సీనియర్ పోలీస్ అధికారి తెలిపారు. తీవ్రమైన నిఘా ఉంచాలని ఇప్పటికే డిప్యూటీ పోలీస్ కమిషనర్లను(డిసిపిలను) ఆదేశించినట్లు, తమ ప్రాంతాల్లో శాంతిభద్రతలు కాపాడేందుకు డిసిపిలు ఇప్పటికే ఓ ప్రణాళికను రూపొందించారని ఆయన వివరించారు. 'ఎవరూ శాంతిభద్రతలను ఉల్లంఘించడానికి అనుమతించబోము' అని ఆ అధికారి స్పష్టం చేశారు.

# అట్టుడికిన నగరం

**హైదరాబాద్ ఏప్రిల్, 1 (సూర్యసేన ప్రతినిధి):** హెచ్‌సియు పక్కన ఉన్న కంచ గచ్చిబౌలి భూములపై బిజెపి మంగళవారం నాడు తీవ్రస్థాయిలో విరుచుపడింది. ఈ భూముల వేలం ప్రక్రియను నిలిపివేయాలని ఢిల్లీలో కేంద్ర మంత్రులు ధర్మేంద్ర ప్రదాన్, భూపేంద్ర యాదవ్‌లకు రాష్ట్రానికి చెందిన ఆ పార్టీ ఎంపిలు వినతిపత్రాలు సమర్పించారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సిఎం రేవంత్‌కు స్వయంగా లేఖ రాసి పర్యావరణ పరిరక్షణకు కమిటీ వేయాలని కోరారు. రాజ్యసభలో లక్ష్మణ్ ఈ అంశాన్ని ప్రస్తావించారు.



హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములపై ఆందోళనలతో నగరం అట్టుడికిపోయింది. హెచ్‌సియూ ముట్టడికి బిజేవైఎం, బిఆర్ఎస్ పిలుపు ఇవ్వడంతో పోలీసులను భారీగా మోహరించారు. హెచ్‌సియూకు వెళ్తన్న వారిని పోలీసులు మధ్యలోనే అడ్డుకుని అరెస్టు చేశారు. బిజేపి నాయకుడు చీకోటి ప్రవీణ్‌ను పోలీసులు అరెస్టు చేసి నార్సింగి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తర్వాత వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు. హెచ్‌సియూకు ముట్టడికి పిలుపు ఇవ్వడంతో పోలీసుల ను భారీ ఎత్తున మోహరించారు. మాదాపూర్ డిసిపి వినీ త్, ఎసిపి శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. హెచ్‌సియూ విద్యార్థులు బయటికి రాకుండా పో లీసులు గేట్లు మూసి వేసి బందోబస్తు ఏర్పాటు చేశారు. దీంతో విద్యార్థులు యూనివర్సిటీలో ఆందోళన చేశారు. మరోవైపు బిజేవైఎం కార్యకర్తలు యూనివర్సిటీ వైపు వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులకు వారిని ఎక్కడికక్కడ అరెస్టు చేశారు. కొందరు బిజేవైఎం కార్యకర్తలను గచ్చిబౌలి, మాదాపూర్ పోలీసులు ముందుగానే హౌస్ అ రెస్టు చేశారు. ఇలా అరెస్టు చేసిన వారిని నార్సింగి, గచ్చిబౌలి, మాదాపూర్ పోలీస్ స్టేషన్లకు తరలించారు. బిజేవై ఎం, ఎబివిపి, వామపక్షాల నాయకులు యూనివర్సిటీలోపలికి వెళ్లేందుకు యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. వారిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

**హైదర్‌గూడ వద్ద ఉద్రిక్తత**

హైదర్‌గూడ ఎమ్మెల్యే క్వార్టర్స్ నుంచి బిజెపి ఎమ్మెల్యేలు హెచ్‌సియూ భూముల వద్దకు బయలుదేరి, బాధిత విద్యార్థులు, హెచ్‌సీయూ యాజమాన్యం, ప్రభుత్వ పెద్దలతో మాట్లాడేందుకు సమాయత్తమవుతున్న క్రమంలోనే పోలీసులు వారిని అడ్డుకున్నారు. హెచ్‌సియూ వద్దకు వెళ్లేందుకు ఎవరికీ అనుమతి లేదని పోలీసులు బీజేపీ నాయకులను అడ్డుకున్నారు. దీంతో హైదర్‌గూడ ఎమ్మెల్యే క్వార్ట ర్స్ వద్ద ఉద్రిక్తత పరిస్థితి ఏర్పడింది. బీజేపీ ముఖ్యనేతలు బయటకు రాకుండా పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. ఈ క్రమంలో బీజేపీ నేతలు, పోలీసుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. తర్వాత బిజెపి నాయకులను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. హెచ్‌సియూ భూములపై విద్యార్థుల ఆందోళన కొనసాగుతోంది. విద్యార్థి సంఘాలు హెచ్‌సియూలో మంగళవారం తరగతుల బహిష్కరణకు పిలుపునిచ్చాయి. హెచ్‌సియూ భూముల వేలంను అడ్డుకుంటామని విద్యార్థులు హెచ్చరించారు. ఈ క్రమంలోనే యూనివర్సిటీ నుంచి బయటికి వచ్చేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో అక్కడే ఉన్న విద్యార్థులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పోలీస్ గో బ్యాక్ అంటూ విద్యార్థులు నినాదాలు చేశారు. పరిస్థితి అదుపుతప్పడంతో పలువురు విద్యార్థులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. భూముల వేలంపై ప్లకార్డులతో విద్యార్థులు నిరసన తెలుపుతున్నారు. ఇంచు భూమి కూడా వదులుకోమంటూ విద్యార్థులు నినాదాలు చేశారు.

**బిఆర్ఎస్ నాయకుల హౌస్ అరెస్టు**

బిఆర్ఎస్ నాయకులు హెచ్‌సియూకు పిలుపు ఇవ్వడంతో పోలీసులు వారిని ఎక్కడికక్కడ అరెస్టు చేశారు. మాజీ మంత్రులు హరీష్ రావు, కెటిఆర్, మిగతా ఎమ్మెల్యేలను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు.

# అవినీతిపై రాజీ పడ్డారా?

**పంజాగుట్ట ఏప్రిల్, 1 (సూర్యసేన ప్రతినిధి):** అది ప్రతిష్టాత్మక నిమ్స్ ఆస్పత్రి. దేశవ్యాప్తంగా పే రొందిన హాస్పిటల్. ఇక్కడ కోవిడ్ సమయంలో ఓ వ్యక్తి తన తల్లిని చేర్పించేందు కు బెడ్ కావాలని వస్తే ఆస్పత్రి అధికారి ఒకరు రూ.లక్ష లంచం తీసుకున్నారు. రూ.వెయ్యి మాత్రమే తీసుకున్నట్లు రశీ దు ఇచ్చాడు. దీనిపై సదరు యువకుడు ఆధారాలతో సహా పంజగుట్ట పోలీసులకు, నిమ్స్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశాడు. ఈ ఉదంతం గురించి చదివిన వారికి ఆశ్చర్యం కలగక మానదు. నిమ్స్ వంటి వైద్య సంస్థలో ఇలా బెడ్ కోసం రూ.లక్ష తీసుకోవడం ఏంటని విమర్శలు భారీగా వచ్చాయి. ఇది ఒక వంతైతే..ఇప్పుడు తాజాగా ఈ ఘటనపై జరిగిన ఉదంతం మరింత షాక్‌కు గురిచేస్తోంది.

**అది ఏంటంటే..**

పంజగుట్ట పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఇంత సీరియస్ కేసును ఇప్పుడు లోక్‌అదాలత్‌లో రాజీ చేసి చేతులు దులుపుకున్నారు. దీనిపై రాందాస్ మన్నె అనే సామాజిక వేత్త అభ్యంతరం వ్యక్తం చేస్తూ నిమ్స్ యాజమాన్యానికి, ఇతర అధికారులకు ఒక లేఖ రాశాడు. ఆపద సమయంలో అత్యవసర వైద్యం కోసం వచ్చిన వ్యక్తి విషయంలో మానవత్వం చూపకుండా..సంపాదనే ధ్యేయంగా వ్యవహరించిన సదరు అధికారిపై చర్యలు తీసుకోకుండా..లోక్‌అదాలత్‌లో రాజీ చేయడం ఏంటని ఆయన ప్రశ్నించాడు. అసలు దీని వెనుక ఉన్న సూత్రధారులు, పాత్రధారులు ఎవరని ఆయన ప్రశ్నిస్తున్నాడు. నిమ్స్‌లో రోజుకు ఇలాంటి ఘటనలు ఎన్ని జరుగుతున్నాయోనని అనుమానం వ్యక్తం చేశాడు. ఇది ఇప్పుడు నిమ్స్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

**అరెస్టు వారెంటు జారీ అయినా...**

కరోనా సమయంలో నిమ్స్‌లో జరిగిన బెడ్‌ల అమ్మకంపై పోలీసులు సీరియస్‌గా విచారణ చేపట్టారని తెలిసింది. ఈమేరకు అప్పట్లో ఈ వ్యవహారంలో మధ్యవర్తిగా వ్యవహరించిన ప్రైవేట్ వ్యక్తిపై అరెస్ట్ వారెంట్ కూడా జారీ అయిందని తెలిసింది. అతన్ని విచారించగా నిమ్స్‌లో అప్పట్లో కీలక పోస్టులో ఉన్న ఒక అధికారి పేరు..అతడు చేస్తున్న అక్రమాలు వెల్లడించినట్లు తెలిసింది. దీంతో అతని పేరు కూడా ఎఫ్ఐఆర్‌లో చేర్చినట్లు తెలిసింది. అయితే ఈ పరిణామాల గురించి తెలుసుకున్న ఆ నిమ్స్ ఉన్నతాధికారి..ఓ పోలీస్ ఉన్నతాధికారి అండతో అరెస్టు కాకుండా తప్పించుకున్నట్లు తెలిసింది. ఈ కేసు నుంచి బయటపడేలా అడ్డదారులు తొక్కినటుల తెలుస్తోంది.

**ఇంత పెద్ద తప్పుకు శిక్ష వేయరా..?**

నిమ్స్‌లాంటి ధర్మాసుపత్రిలో ఏకంగా ఓ బెడ్ కోసం రూ.లక్ష వసూలు చేయడం ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. నిమ్స్‌పై ఆశతో ఎంతో మంది పేదలు వస్తుండగా..ఇలా అవినీతి అక్రమాలతో పేద రోగులను ఇబ్బంది పెట్టడం ఎంతవరకు సబబని ప్రశ్నిస్తున్నారు.




నిమ్స్ మేనేజ్‌మెంట్‌కు తెలియకుండా అంత సీరియస్ కేసును ఎలా రాజీ చేస్తారని, అడ్డంగా బుక్కయినా..అవినీతి పరులకు శిక్ష వేయకుండా ఎలా వదిలేస్తారని ప్రశ్నిస్తున్నారు.

నిమ్స్‌లో పడకల అమ్మకం అనేది పెద్ద నేరం కాదా? అంత పెద్ద ఘటనని సీరియస్‌గా తీసుకోకపోవడం వెనుక కారణమేంటని అడుగుతున్నారు.

అసలు బెడ్లు ఎన్ని అమ్ముకున్నారు..ఎంత అవినీతి జరిగింది..ఎవరెవరు పాత్రధారులు అనేది విచారించకుండా ఏకంగా కేసునే రాజీ దశకు చేర్చడం ఆశ్చర్యానికి గురిచేస్తోందని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

# చట్ట ప్రకారం ఎంత బంగారం ఉండొచ్చు....




**ముంబై ఏప్రిల్, 1 (సూర్యసేన ప్రతినిధి):** ఆదాయపు పన్ను చట్టం ప్రకారం.. వ్యక్తుల వద్ద ఉండే బంగారంపై కొన్ని పరిమితులు ఉన్నాయి. లిమిట్‌కు మించి బంగారం ఉంటే మాత్రం.. దానికి లెక్కలు చూపించాల్సి ఉంటుంది. ఇన్‌కమ్ ట్యాక్స్ యాక్ట్ 1961లోని 132 సెక్షన్ ఈ విషయాన్ని సూచిస్తోంది. ఇన్కమ్ ట్యాక్స్ అధికారులు సోదాలు నిర్వహించినప్పుడు.. మీ వద్ద పరిమితికి మించి గోల్డ్ లభిస్తే.. అవి ఎలా వచ్చాయో లెక్కలు చూపించాలి. అందుకు సంబంధించిన డాక్యుమెంట్లు సబ్మిట్ చేయాలి. వారసత్వంగా సంక్రమించిన నగలైతే.. గిఫ్ట్ రూపంలో వచ్చిన డాక్యుమెంట్స్ కూడా ఇవ్వాలి. లేదంటే జప్తు చేసే అధికారం ప్రభుత్వానికి ఉంటుంది. మన దేశం ప్రజలు బంగారు ప్రియులు. బంగారు ఆభరణాలను ఎక్కువగా ఇష్టపడుతుంటారు. ఆర్థిక స్థోమతకు తగ్గట్టుగా నగదును పొదుపు చేసుకుని మరీ పసిడిని కొనుగోలు చేస్తుంటారు. పండగలు, పెళ్లిళ్ల ఇలా శుభకార్యం ఏదైనా బంగారం కొంటూనే ఉంటారు. బంగారాన్ని ఓ హోదాగా భావించి ఒంటి నిండా బంగారు ఆభరణాలతో ముస్తాబు అవుతారు. ఎక్కడికెళ్లినా సరే బంగారం ఉండాల్సిందే. అయితే బంగారం గురించి కొన్ని నిజాలు తెలుసుకుందాం? అసలు మీరు ఒంటినిండా బంగారం వేసుకుంటున్నారు కదా అది ఎంత వరకు మీ దగ్గర ఉండాలో అన్న విషయం ఎవరికైనా తెలుసా? మోతాదుకి మించి బంగారం మీ వద్ద ఉంటే ఏం జరుగుతుందో తెలుసా? ఆదాయపు పన్ను చట్టం ప్రకారం, వ్యక్తుల దగ్గర ఉండే బంగారంపై కొన్ని పరిమితులు ఉన్నాయి. ఈ లిమిట్ మించితే, దాని గురించి లెక్కలు చూపించాలి. ఇన్‌కమ్ ట్యాక్స్ యాక్ట్ 1961లోని సెక్షన్ 132 ఈ నియమాన్ని సూచిస్తుంది. ఇన్‌కమ్ ట్యాక్స్ అధికారులు సోదాలు చేసినప్పుడు, పరిమితి కంటే ఎక్కువ బంగారం దొరికితే, దాని మూలం గురించి వివరణ ఇవ్వాలి. సంబంధిత డాక్యుమెంట్లు సమర్పించాలి. వారసత్వంగా వచ్చిన నగలైతే, గిఫ్ట్‌గా వచ్చినట్లు ఆధారాలు చూపాలి. లేకపోతే, ప్రభుత్వం దానిని జప్తు చేయవచ్చు.

## సొంత కంపెనీకే 'ఎక్స్'ను అమ్మేసిన ఎలన్ మస్క్...




**ముంబై ఏప్రిల్, 1 (సూర్యసేన ప్రతినిధి):** ప్రముఖ సోషల్ మీడియా దిగ్గజం 'ఎక్స్' (గతంలో ట్విట్టర్)ను విక్రయించినట్లు ఎలన్ మస్క్ వెల్లడించారు. అయితే దీన్ని తన సొంత ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సంస్థ అయినటువంటి 'ఎక్స్ఎఐ'కే 33 బిలియన్ల డాలర్ల (దాదాపు రూ. 2.82 లక్షల కోట్లు)కు అమ్మేసినట్లు 'ఎక్స్' వేదికగా మస్క్ ప్రకటించారు. ఈ లావాదేవీ పూర్తిగా స్టాక్ రూపంలో జరిగిందన్నారు. తాజా స్వాధీనంతో ఎక్స్ఎఐ విలువను 80 బిలియన్ డాలర్లుగా నిర్ధారించారు. 2022 అక్టోబర్‌లో ట్విటర్‌ను 44 బిలియన్ డాలర్ల (రూ. 3.76 లక్షల కోట్లకు)కు ఎలాన్ మస్క్ కొనుగోలు చేశారు. ఆ సంస్థలతో అనేక మార్పులు చేయడంతో పాటుగా ట్విట్టర్ పేరును కూడా ఎక్స్‌గా మార్చారు. దాదాపు 75 శాతం మంది ఉద్యోగులను తొలగించి వారిని రోడ్డున పడేశారు. చాట్‌జిపిటికి పోటీగా గతేడాది మస్క్ 'ఎక్స్ఎఐ'ను ప్రారంభించిన విషయం తెలిసిందే. ఎక్స్ఎఐ అధునాత ఎఐ సామర్థ్యాన్ని, ఎక్స్‌కు అనుసంధానించడం ద్వారా ఉత్తమ ఫలితాలు రాబట్టవచ్చని మస్క్ తన పోస్టులో పేర్కొన్నారు.

## ఈ సంవత్సరంలో స్టాక్ మార్కెట్‌కు ఏయే రోజుల్లో సెలవలంటే....!




**ముంబై ఏప్రిల్, 1 (సూర్యసేన ప్రతినిధి):** ఈద్-ఉల్-ఫితర్ నేపథ్యంలో స్టాక్ మార్కెట్లకు సెలవు. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజితో పాటు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజీలో కూడా కార్యాకలపాలకు బ్రేక్ పడింది. ఇక్విటీలు, డెరివేటివ్స్, కరెన్సీ మార్కెట్లు, ఎస్ఎల్‌బీ, ఎలక్ట్రానిక్ గోల్డ్ రిసీట్స్ వంటివాటి ట్రేడింగ్ మళ్లీ రేపటి నుంచి ప్రారంభం కానుంది. తమ వ్యూహాలను సమీక్షించుకునేందుకు ట్రేడర్లకు సెలవులు ఓ గొప్ప అవకాశం. ప్రోర్ట్ పోలియోల పనితీరును జాగ్రత్తగా సమీక్షించి లాభాలను పెంచుకునేందుకు సెలవుల్లోనే అవకాశం దొరకుతుంది. అంతేకాకుండా, సెలవుల్లో కుటుంబసభ్యులతో గడపడం కూడా మానసిక ఉల్లాసాన్ని ఇస్తుంది. మరింత ఉత్సాహంగా మరుసటి రోజు పనిలోకి దిగే మూడ్‌ను సెట్ చేస్తుంది. ఈ ఏడాదిలో స్టాక్ మార్కెట్లకు మొత్తం 14 సెలవలు ఉన్నాయి. మహాశివరాత్రి, హోలీ సెలవులు పూర్తయ్యాయి. భారత్‌లోని స్టాక్ ఎక్స్ఛేంజీలల్లో జాతీయ స్టాక్ ఎక్స్ఛేంజ్ అతిపెద్దది. 3.4 ట్రిలియన్ డాలర్ల మార్కెట్ క్యాపిటలైజేషన్‌తో ప్రపంచంలోనే నెం.1 స్థానంలో ఉంది. ఎన్ఎస్ఈలో సోమవారం నుంచి శుక్రవారం వరకూ ఉదయం 9.15 నుంచి మధ్యాహ్నం 3.30 వరకూ ట్రేడింగ్ సాగుతుంది. శని, ఆదివారాల్లో మాత్రం కార్యకలాపాలు పూర్తిగా నిలిచిపోతాయి.

## దూసూ టవర్లను 5జిగా మారుస్తాం!




**ముంబై ఏప్రిల్, 1 (సూర్యసేన ప్రతినిధి):** ప్రభుత్వ టెలికం కంపెనీ బిఎస్ఎన్ఎల్ దేశ వ్యాప్తంగా ఒక్క లక్ష 4జి మొబైల్ టవర్లను స్వదేశీ పరిజ్ఞానంతో ఏర్పాటు చేసిందని కేంద్ర టెలికం శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా తెలిపారు. వీటిని వచ్చే జూన్ నుంచి 5జిగా మార్చే ప్రక్రియను చేపట్టనున్నామని చెప్పారు. సెప్టెంబర్ 2023 నుంచి 2025 మార్చి 5 మధ్య 83,629 బిఎస్ఎన్ఎల్ టవర్లను 4జిగా ఆధునీకరించామని ఇటీవలే పార్లమెంట్‌కు మంత్రి తెలిపారు. మరో 74,123 సైట్లను 4జిగా మార్చనున్నామన్నారు. ఆత్మనిర్భర్ భారత్ యోజన కింద వీటిని అప్‌గ్రేడ్ చేస్తోన్నామని చెప్పారు. ప్రభుత్వం డైరెక్ట్ టు డివైస్ ఉపగ్రహ సేవలను ప్రారంభించిందని సింధియా తాజాగా వెల్లడించారు. ఈ సాంకేతికతలో నెట్‌వర్క్‌కు కనెక్ట్ కానప్పుడు కూడా స్మార్ట్‌ఫోన్ నుంచి సందేశాలను పంపొచ్చన్నారు.
అప్పుడు కనెక్టివిటీ మొబైల్ టవర్ నుంచి కాకుండా ఉపగ్రహం నుంచి నేరుగా అందుతుందన్నారు. భారత్‌లో ఎలాన్ మస్క్ స్టార్‌లింక్ శాటిలైట్ ఇంటర్నెట్ సేవలను ప్రారంభించడానికి దరఖాస్తు చేసుకున్నారన్నారు. దీని కోసం ఇతర అనేక కంపెనీలు సైతం ఆసక్తిని చూపిస్తున్నాయన్నారు. శాటిలైట్ ఇంటర్నెట్ కమ్యూనికేషన్ సేవల కోసం ఇప్పటికే రిలయన్స్, భారతీ ఎయిర్‌టెల్‌కు అనుమతులు ఇచ్చామని చెప్పారు. ప్రస్తుతం భారత్‌లో నాలుగు టెలికం కంపెనీలు ఉన్నాయన్నారు. 2014లో 90కోట్ల మంది మొబైల్ వినియోగదారులు ఉండగా.. ప్రస్తుతం ఈ సంఖ్య 120 కోట్లకు పైగా పెరిగిందన్నారు. 97 కోట్ల మంది ఇంటర్నెట్ వినియోగదారులున్నారన్నారు. ప్రభుత్వ రంగ సంస్థ బిఎస్ఎన్ఎల్‌కు శాటిలైట్ ఇంటర్నెట్ సేవలను అందించకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## భారీగా తగ్గిన టోల్ ట్యాక్స్!




**ముంబై ఏప్రిల్, 1 (సూర్యసేన ప్రతినిధి):** కేంద్ర సర్కార్ నిర్ణయంతో భారీగా టోల్ ట్యాక్స్‌లు తగ్గాయి. ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాలను కలిపే హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై ప్రయాణించే వారికి ఊరట లభించింది. వాహనాలకు టోల్ ట్యాక్స్ తగ్గిస్తూ జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్-విజయవాడ హైవేపై మంగళవారం(ఏప్రిల్ 1) తెల్లవారుజాము నుంచి అమలులోకి రానున్నాయి. రవాణా మార్గాలు పెరిగిన తర్వాత రోడ్డు ప్రయాణాలు సరదా మారిపోయాయి. ప్రయాణ ధోరణి ప్రారంభమైనప్పటి నుండి, ప్రజలు మరింత ఎక్కువ రోడ్డు ప్రయాణాలు చేయడం ప్రారంభించారు. అయితే కారు తీసుకొని ప్రయాణం ప్రారంభించాలనుకుంటే, ముందుగా మ్యాప్‌ని చూసి, ఆ తర్వాత టోల్ ఎంత ఖర్చువుతుందో చూస్తాం. ఇటీవల టోల్ ట్యాక్స్ చూసిన తర్వాత, కొన్నిసార్లు మన ప్లాన్‌లను కూడా రద్దు చేసుకుంటాం.
అయితే కేంద్ర సర్కార్ నిర్ణయంతో భారీగా టోల్ ట్యాక్స్‌లు తగ్గాయి. ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాలను కలిపే హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై ప్రయాణించే వారికి ఊరట లభించింది. వాహనాలకు టోల్ ట్యాక్స్ తగ్గిస్తూ జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్-విజయవాడ హైవేపై మంగళవారం(ఏప్రిల్ 1) తెల్లవారుజాము నుంచి అమలులోకి రానున్నాయి. హైదరాబాద్-విజయవాడ మార్గంలోని 65 జాతీయ రహదారిపై ప్రయాణించే వాహనాలకు టోల్ ట్యాక్స్ తగ్గిస్తూ ఎన్‌హెచ్ఏఐ నిర్ణయం తీసుకుంది. తగ్గిన టోల్‌ట్యాక్స్ ఏప్రిల్ 1 నుంచి అమలులోకి రానున్నాయి. తెలంగాణలో చౌటుప్పల్ మండలం పంతంగి, కేతేపల్లి మండలం కొర్లపహాడ్, ఆంధ్రప్రదేశ్‌లోని నందిగామ సమీపంలోని చిల్లకల్లు టోల్‌ప్లాజాల ద్వారా ప్రస్తుతం టోల్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారు. అత్యధికంగా పంతంగి టోల్ ప్లాజా వద్ద కార్లు, జీపులు, వ్యాన్‌లకు ఒక వైపు ప్రయాణానికి రూ. 15, ఇరువైపులా కలిపి రూ. 30, తేలికపాటి ట్రాన్స్‌పోర్టు వాహనాలకు అయితే ఒక వైపు ప్రయాణానికి రూ. 25, ఇరువైపులా కలిపి రూ. 40, బస్సు, ట్రక్కులకు ఒక వైపు ప్రయాణానికి రూ. 50, ఇరువైపులా కలిపి రూ. 75 వరకు తగ్గించినట్లు ఎన్‌హెచ్ఏఐ పేర్కొంది. అటు ఆంధ్రప్రదేశ్‌లోని చిల్లకల్లు టోల్‌ప్లాజా వద్ద అన్ని వాహనాలకు కలిపి ఒక వైపునకు రూ. 5, ఇరువైపులా కలిపి రూ. 10 చొప్పున మాత్రమే తగ్గించారు. 24 గంటలలోపు తిరుగు ప్రయాణం చేస్తే అన్ని రకాల వాహనాలకు టోల్ రుసుములో 25 శాతం మినహాయింపు ఉంటుందని ఎన్‌హెచ్ఏఐ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. 2026 మార్చి 31 వరకు తగ్గిన టోల్ ధరలు అమలులో ఉంటాయని తెలిపింది. ఇదిలావుంటే, తెలంగాణలోని యాదాద్రి భువనగిరి జిల్లా దండుమల్కాపురం నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని నందిగామ వరకు 181.5 కిలోమీటర్లను జీఎమ్మార్ సంస్థ రూ. 1,740 కోట్లతో బీవోటీ పద్ధతిలో నాలుగు వరుసల రహదారిని నిర్మించింది. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై 2012 డిసెంబరు నెల నుంచి పంతంగి, కొర్లపహాడ్, చిలకల్లు వద్ద ఉన్న మూడు టోల్ ప్లాజాల ద్వారా టోల్ వసూళ్లు ప్రారంభమయ్యాయి. 2024 జూన్ 31 వరకు జీఎమ్మార్ సంస్థ టోల్ వసూళ్లు, రహదారి నిర్వహణను పర్యవేక్షించింది. గతేడాది జులై 1 నుంచి టోల్ వసూళ్లను ఎన్‌హెచ్ఏఐ ఏజెన్సీల ద్వారా చేపడుతోంది. జీఎమ్మార్ సంస్థ ఉన్నప్పుడు ఏడాదికోసారి టోల్ ట్యాక్స్‌లను పెంచుకునేందుకు ఒప్పందం ఉండేది. ఇప్పుడు ఎన్‌హెచ్ఏఐ టోల్ వసూళ్లను చేపడుతున్న నేపథ్యంలో టోల్ టాక్సులను తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది.

## 5.44 లక్షలకే 7 సీటర్ కారు.. 27 కి.మీ మైలేజ్...




**ముంబై ఏప్రిల్, 1 (సూర్యసేన ప్రతినిధి):** మార్కెట్లో బడ్జెట్ విభాగంలో సరసమైన 7 సీట్ల కార్లు వస్తున్నాయి. దీంతో కుటుంబ తరగతిలో వాటి డిమాండ్ గణనీయంగా పెరుగుతోంది. ఇప్పుడు అందరూ హ్యాచ్‌బ్యాక్, సెడాన్ కార్లను కొనటం ఆపేసి ఈ చౌకైన 7 సీట్ల కార్ల వైపు మొగ్గు చూపుతున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని, కార్ల కంపెనీలు ఇప్పుడు గతంలో కంటే ఈ విభాగంపై ఎక్కువ దృష్టి పెట్టడం ప్రారంభించాయి. ఇప్పుడు మీరు కూడా మీ కుటుంబానికి సరసమైన ధరలో 7 సీట్ల కారు కొనబోతున్నట్లయితే, మారుతి ఈకో కారు మీకు ఉత్తమం అని చెప్పవచ్చు. మారుతి ఈకో కారు 5, 7 సీట్లలో మార్కెట్లో లభిస్తుంది. ఈ కారు శక్తి విషయానికొస్తే.. ఇది 1.2 L పెట్రోల్ ఇంజిన్‌ను కలిగి ఉంది. మారుతి ఈకో 81 PS శక్తిని, 104 Nm టార్క్‌ను ప్రొడ్యూస్ చేస్తుంది. ఇది CNG ఆప్షన్ లో కూడా అందుబాటులో ఉంది. ఇక మైలేజ్ విషయానికి వస్తే.. మారుతి ఈకో కారు పెట్రోల్ మోడ్‌లో 20 కి.మీ/లీటర్ మైలేజీని అందిస్తుంది. మరోవైపు.. ఈ కారు CNG మోడ్‌లో 27 కి.మీ/కీ.మీ మైలేజీని ఇస్తుంది. భద్రత కోసం..మారుతి ఈకోలో డ్యూయల్ ఎయిర్‌బ్యాగ్‌లు, EBD తో కూడిన యాంటీ-లాక్ బ్రేకింగ్ సిస్టమ్, చైల్డ్ లాక్, స్లైడింగ్ డోర్లు, డ్రైవర్, ప్యాసింజర్ సైడ్ ఎయిర్‌బ్యాగ్‌లు, రివర్స్ పార్కింగ్ సెన్సార్ వంటి ప్రత్యేక లక్షణాలు ఇందులో ఉన్నాయి. కాగా, ఈకో ధర రూ. 5.44 లక్షల నుండి ప్రారంభమవుతుంది. ఇది 1.2 L పెట్రోల్ ఇంజిన్‌ను కలిగి ఉంది. మారుతి ఈకో 81 PS శక్తిని, 104 Nm టార్క్‌ను ప్రొడ్యూస్ చేస్తుంది. ఇది CNG ఆప్షన్ లో కూడా అందుబాటులో ఉంది. ఇక మైలేజ్ విషయానికి వస్తే.. మారుతి ఈకో కారు పెట్రోల్ మోడ్‌లో 20 కి.మీ/లీటర్ మైలేజీని అందిస్తుంది.

# అందరూ తెలుగువాళ్లే..!



'ఇది నా డ్రీమ్‌టీమ్. ఇంద్రగంటి మోహనకృష్ణ దర్శకత్వంలో నటించాలన్న నా కల ఈ సినిమాతో నెరవేరింది' అన్నారు ప్రియదర్శి. ఆయన కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'సారంగపాణి జాతకం'. మోహనకృష్ణ ఇంద్రగంటి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీదేవి మూవీస్ పతాకంపై శివలెంక కృష్ణప్రసాద్ నిర్మిస్తున్నారు. ఈ నెల 18న ప్రేక్షకుల ముందుకురానుంది. సోమవారం ప్రీరిలీజ్ వేడుకను నిర్వహించారు. అందరూ తెలుగు ఆర్టిస్టులు నటించిన పూరిపూర్ణమైన తెలుగు సినిమా ఇదని దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి తెలిపారు. కేవలం జాతకాలను మాత్రమే నమ్మకుండా మనం చేయాల్సిన పని చేయాలనే గొప్ప పాయింట్‌ను ఆవిష్కరించే చిత్రమిదని నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ అన్నారు.


# ఆయన సినిమా అనగానే భయపడ్డా!


'చేస్తున్న క్యారెక్టర్‌ని బట్టి ఆయన బిహేవియర్ ఉంటుంది. జోవియల్ క్యారెక్టర్ చేస్తుంటే సెట్‌లో కూడా జోవియల్‌గా ఉంటారు. అదే సీరియస్ క్యారెక్టర్ చేస్తుంటే సెట్‌లోనూ గంభీరంగా ఉంటారు. ఒక్కసారి మేకప్ వేసుకున్న తర్వాత పాత్రగా మారిపోతారు. అలాంటి యాక్టర్‌ని నేను ఇప్పటివరకూ చూడలేదు.' అంటూ బాలకృష్ణను కొనియాడారు నటి సంయుక్త మీనన్. ప్రస్తుతం ఆమె బాలకృష్ణ 'అఖండ-తాండవం' సినిమాలో కీలక భూమిక పోషిస్తున్న విషయం తెలిసిందే. ఆ పాత్ర గురించి, బాలకృష్ణతో వర్కింగ్ ఎక్స్‌పీరియన్స్ గురించి ఇటీవల ఓ తమిళ ఇంటర్వ్యూలో ఆసక్తికరంగా మాట్లాడింది సంయుక్త. ఇంకా చెబుతూ 'బాలయ్యసార్ సినిమా అనగానే ముందు భయపడ్డా. ఆయన లెజెండరీ యాక్టర్. ఆయన కెరీర్‌లో సగం కూడా ఉండదు నా వయసు. హ్యాండిల్ చేయగలనా? అని సందేహించా. కానీ లొకేషన్‌లోకి వెళ్లాక, ఆర్టిస్టులను ఆయన ఓన్ చేసుకునే తీరు చూసి ఆశ్చర్యపోయా. తొలి గంటలోనే నా అనుమానాలన్నీ పటాపంచలైపోయాయి. 'నువ్వు మంచి యాక్టర్‌వి.. నీకు ఇది పెద్ద విషయం కాదు..' అంటూ భుజం తట్టేవారు. ఇందులో నా పాత్ర రెగ్యులర్ హీరోయిన్ పాత్రలా ఉండదు. విభిన్నంగా ఉంటుంది. అంతకు మించి చెప్పను.' అన్నారు సంయుక్తా మీనన్.



### ఓటీటీ షో కోసం గ్లామర్ అమాంతం పెంచేసిన ప్రియాంక..

# ఏంటి ఈ అరాచకం





ప్రియాంక జైన్ అంటే వెంటనే ఆమె గుర్తు రాకపోవచ్చు. కాని బిగ్ బాస్ షోలో సందడి చేసిన ప్రియాంక జైన్ అంటే వెంటనే గుర్తు పడతారు. గతంలో సీరియల్స్‌లో నటించిన ప్రియాంక జైన్ బిగ్ బాస్ షోతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆమె ప్రియుడు శివ్ కుమార్ తో కలిసి యూట్యూబ్ లో రెగ్యులర్ గా వ్లాగ్స్ చేస్తుంటారు. కొన్ని సార్లు వారు విమర్శల బారిన పడుతుంటారు. వ్లాగ్స్ పేరుతో జనాలని మీరు పిచ్చోళ్లని చేస్తున్నారా అంటూ కొందరు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తుంటారు. అయితే ప్రియాంక సోషల్ మీడియాలో కూడా చాలా యాక్టివ్‌గా ఉంటుంది. అప్పుడప్పుడు గ్లామర్ ఫొటోలు కూడా షేర్ చేస్తూ ఫ్యాన్స్ కి మంచి ట్రీట్ ఇస్తుంటుంది. అయితే ప్రియాంక జైన్ ఎప్పుడు హద్దులు దాటలేదు. డ్రెస్ విషయంలో కాస్త రిజర్వ్‌డ్‌గానే ఉండేది. అయితే భారీ అంచనాలతో డ్యాన్స్ ఐకాన్ 2 షోలో అడుగుపెట్టిన ఈ భామ టాలెంట్ మాములుగా చూపించలేదు. బిగ్‌బాస్ షోలో కూడా కాస్త పద్ధతిగానే కనిపించిన ప్రియంక ఓటీటీ షో అనగానే హద్దులు చెరిపేసింది. ఈ ఎపిసోడ్ కోసం ప్రియాంక వేసిన ఔట్‌ఫిట్ మాములుగా లేదు. క్లీవజ్ షోతో కుర్రాళ్ల మైండ్ బ్లాక్ చేసింది. జాలీల డ్రెస్‌తో కాస్త కవర్ చేసిన అందాలన్ని క్లియర్‌గా కనిపిస్తున్నాయి. మరోవైపు థైస్ షోతో పిచ్చెక్కించింది. ప్రియాంక ఈ రేంజ్ గ్లామర్ షో చేస్తుందని ఎవరు ఊహించలేదంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఆహాలో ప్రసారం అవుతున్న ఐకాన్ 2 షోలో ముమైత్ అడుపెట్టడంతో ఇప్పుడు ముమైత్ వర్సెస్ ప్రియాంక అన్నట్టుగా మారింది. ముమైత్ ఖాన్ సహా ఆమె కంటెస్టెంట్‌ని నామినేట్ చేస్తున్నట్లు ప్రియాంక చెప్పింది. కారణం ఏంటని అడగ్గా, ఏదో ఒక కారణం అలా చెప్పేసింది. మీరు వైల్డ్ కార్డ్ ఎంట్రీలో వచ్చారు కనుక నామినేషన్స్‌కి వెళ్లి ప్రూవ్ చేసుకుంటే మీ స్ట్రెంథ్ మరింత పెరుగుతుంది అంటూ ఓ కారణం చెప్పింది. సరైన రీజన్ లేకే పిచ్చి కారణాలు చెబుతున్నావ్ అని ముమైత్ ఫైర్ అయింది. నేను మిమ్మల్ని మేమ్ అంటూ గౌరవంగా పిలుస్తుంటే మీరేంటి అరుస్తున్నారు అంటూ ప్రియాంక కౌంటర్ ఇచ్చింది. నువ్వు మేమ్ అని పిలుస్తూ అందరి ముందు భలే నటిస్తున్నావ్.. నీ గురించి నాకు తెలుసు.. డ్యాన్స్ షోలో డ్యాన్స్ మాత్రం చేస్తే చాలు.. ఇంతకంటే ఎక్కువ మాట్లాడకు అంటూ రెచ్చిపోయింది ముమైత్. ఆమె మాటలకి ప్రియాంక బిత్తరపోయింది. ప్రోమో వీడియో నెట్టంట తెగ వైరల్ అవుతుంది.






EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **PALVAI JANAIAH,** PRINTED AT **R K ART PRINTERS,** H.NO. 1-9-277/23/B, VIDYANAGAR, NALLAKUNTA, HYDERABAD-500044, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 2-1-115/3/16/1, MAMILLAGADDA, SURYAPET-508213,NALGONDA DISTRICT, TELANGANA STATE. **EDITOR : PALVAI JANAIAH,**
**RNI. No: TELTEL/2023/85598,** CELL: 9951241048, EMAIL : srptsurya@gmail.com